


## రాహుల్ గాంధీకి మైనార్టీ నాయకుల జ్ఞాపిక


జోడో యాత్రలో రాహుల్ గాంధీకి జ్ఞాపికను అందజేస్తున్న కాంగ్రెస్ మైనార్టీ నాయకులు

**సంగారెడ్డి టౌన్, నవంబరు 3, ప్రభాతవార్త:** రాహుల్ గాంధీ నిర్వహిస్తున్న భారత్ జోడ యాత్ర జిల్లా కేంద్రమైన సంగారెడ్డి శివారులోకి చేరుకోవడంతో సంగారెడ్డి కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ నాయకులు జ్ఞాపికను అందచేశారు. రాహుల్ గాంధీని ఘనంగా స్వాగతం పలికి జ్ఞాపికను అందచేశారు. యాత్రలో రాహుల్ గాంధీతో పాటు కొంత దూరం నడిచి యాత్రకు తమ మద్దతు ప్రకటించారు. కార్యక్రమంలో సంగారెడ్డి ఎమ్మెల్యే తూర్పు జయప్రకాశ్‌రెడ్డి, నియోజకవర్గ మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

## కుకునూర్ వద్ద స్టోన్ క్రషర్ ఏర్పాటు వద్దు : బిజెపి

**వెల్దుర్తి, నవంబర్3 ప్రభాతవార్త:** కుకునూర్ గ్రామ పరిధిలోని సర్వేనెంబర్ 580లో గల గుడి బండపై అక్రమంగా స్టోన్ క్రషర్‌ను ఏర్పాటు చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నా యని, ఈ ప్రయత్నాలను వెంటనే విరమించుకోవాలని నర్సాపూర్ నియోజకవర్గ బీజేపీ ఇంచార్జి సింగాయిపల్లి గోపి డిమాండ్ చేశారు. గురువారం కుకునూరు నుండి పాదయాత్రగా వెళ్లి గుడి బండను సందర్శించారు. ఈ సందర్భంగా బండపై అక్కడక్కడ పడవేసిన విగ్రహాలను బండపైకి తీసు కొచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇక్కడ భవాని మాత గుడి నిర్మాణం చేపడతామని అన్నారు. బస్వాపూర్, కుకునూర్ గ్రామాలకు మధ్యలో ఉన్న బండ సంపదను దోచుకుపోవడానికి హైదరా బాద్ నుండి వస్తున్నారని, అధికారులు క్రషర్ నిర్మాణానికి అనుమతులు ఇవ్వవద్దన్నారు. బీజేపీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని, ఈ ప్రయత్నాలను విరమించుకోవాలన్నారు. బీజేపీ నాయకులు వాల్దాస్ మల్లేశంగౌడ్, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాస్‌గౌడ్, మండల బీజేపీ అధ్యక్షులు చంది నర్సింలు, బీజేపీ నాయకులు విశ్వేశ్, యాదగిరి, నవీన్‌రెడ్డి, యువకులు గ్రామస్థులు పాల్గొన్నారు.


రుద్రారంలో పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణలో మాట్లాడుతున్న జెసి రమేష్

## పరిశ్రమల ఏర్పాటుతో ఉపాధి

### జిల్లా అదనపు పాలనాధికారి రమేష్

**చిన్నశంకరంపేట, నవంబర్ 3, ప్రభాతవార్త:** పరిశ్రమ ఏర్పాటుతో గ్రామస్తులకు ఉపాధి కలుగుతుందని జిల్లా అదనపు పాలనాధికారి రమేష్ తెలిపారు. గురువారం మండల పరిధి రుద్రారం గ్రామంలో నూతనంగా శ్రీరాజ్ ఐరన్ అండ్ స్టీల్ ప్రొడక్షన్ ప్రవేటు లిమిటెడ్ పరిశ్రమను స్థాపించడానికి పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణలో ఆయన పాల్గొన్నారు. స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, యజమాన్యం, గ్రామస్తులు కలిసి కమిటీని ఏర్పాటు చేసి గ్రామస్తులు ఏకీభ వించిన తరువాతనే పనులను చేపట్టాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా పరిశ్రమ మెనెజింగ్ డైరెక్టర్ కిషన్ అగర్వాల్ మాట్లాడుతూ ప్రాజెక్టు వ్యయం 18కోట్లు ఉండగా అందులో 1.8 కోట్ల రుపాయలను పర్యావరణ పరిరక్షణకు కేటాయించినట్లు తెలిపారు. ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం పరిశ్రమ పనులు చేపడుతామని, అత్యాదునిక ఫిల్టర్లు వాడి పొగ, జల కాలుష్యం లేకుండా చూసుకుంటామని తెలిపారు. 40 శాతం భూమిలో చెట్లను పెంచుతామని అన్నారు. గ్రామాభీవృద్ధికి అన్ని విధాలుగా తన వంతు కృషి చేస్తానని హామినిచ్చారు. పరిశ్రమ భూమి రుద్రారం, చందంపేట శివారులో ఉండగా ఎంపిటీసీ శివకుమార్, వార్డు సభ్యుడు ప్రవిణ్, సుధాకర్‌లు తమకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా ప్రజాభిప్రాయ సేకరణ పెట్టడంపై వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామస్తులు పరిశ్రమ ఏర్పాటు ఏకీభవించారు. కార్యక్రమంలో ఆర్డీవో సాయిరాం, ఈఈ కుమార్, తహసీల్దార్ రాజేశ్వర్‌రావు, డిప్యూటీ తహసీల్దార్ మహెం దర్‌గౌడ్, ఆర్ఐ శ్రీహరి, సర్పంచులు రాజిరెడ్డి, లక్ష్మణ్, నాయకులు జీవన్, రమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యకేంద్రంలో 'భగ్గుమన్న' ప్రజారోగ్యం..!

### రోగులకు మందులు కరవు ..కాలం చెల్లిన మందులకు నిప్పు


కాలం చెల్లిన మందులను కాల్చేసి డబ్బాలో నిల్వ చేసిన దృశ్యం

**అక్కన్నపేట, నవంబరు3, ప్రభాతవార**

వైద్యరోగ్యశాఖ ప్రజల ఆరోగ్యాలకు సంబందించిన మందులను పంపిణీ చేసేందుకు ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలకు సరఫరా చేస్తున్నా వైద్యసిబ్బంది మాత్రం పొదుపును పాటించే క్రమంలో ఆరోగ్యానికి ఉపయోగించాల్సిన మందులు కాలం చెల్లిపోతున్నాయి. ఈ క్రమంలో హుస్నాబాద్ వైద్యాధికారిణి డాక్టర్ కస్తూరి సౌమ్య, కోహెడ ఆరోగ్య అధికారి విజయ్‌రావు, వైద్యసిబ్బంది శబ్ధప్రకాశ్‌రావు, స్టాఫ్‌నర్సు నాగమణిలు యంచక్క ఆరుబయట పోసి కాలం చెల్లిన మందుకలకు నిప్పుపెట్టారు. ఈ క్రమంలో ఆ నిప్పుపెట్టిన సంఘటన ఆలస్యంగా వెలుగుచూసింది. ఇదిలా ఉండగా ఆసుపత్రి ఆరుబయట నిప్పుపెట్టిన విషయంలో అక్కడ ఆసుపత్రి గతంలో పని చేసిన తాత్కాలిక సిబ్బంది అభ్యంతరం చెప్పి ఇది చూస్తే పత్రికల్లో వస్తుందని మిట్టపల్లి చంద్రయ్య చెబుతున్నారు. చూసి కాలంచెల్లిన మందులకు నిప్పు పెట్టిన వైద్యసిబ్బంది హుటాహుటిన నిప్పంటుకుని సగం వరకు కాలిన మందులకు చెత్తడబ్బాలో వేసుకుని అక్కన్నపేట ఆసుపత్రిలో భద్రపరుచుకున్నారు. అసలు రోగులకు మందుబిళ్ళలు ఇవ్వకుండా కాలం చెల్లేవరకు ఇన్నాళ్ళు చూసుకుంటూ వస్తున్న వైద్యసిబ్బంది మాత్రం రోగులకు కావాలని అడిగినా ఇవ్వకుండా కేవలం వారం రోజులకు మాత్రమే సరిపడూ మందుబిళ ళ్ళు ఇస్తున్నారని అక్కన్నపేట మండలానికి చెందిన ప్రజలు ఆరోపిస్తున్నారు. ఈ విష యంపై పలు మార్లు వైద్యాధికారులను మందుల కోసం అడిగినా తాము ఎక్కువ బిళ ్లలను ఇవ్వలేమని తమ జిల్లాశాఖ అధికారుల ఆదేశాలకు అనుగుణంగానే ఇస్తు న్నామని నమ్మబలుకుతున్నారు. ఈ నిప్పుపెట్టిన సంఘటనపై వైద్యాధికారుల తీరుపై అక్కన్నపేట ప్రజలు దుమ్మెత్తిపోస్తున్నారు. ఈ నిప్పుపెట్టిన సంఘటనపై జిల్లా వైద్యఆరోగ్యశాఖ సమగ్ర విచారణ చేట్టి ఈ ఘటనపు పాల్పడిఇన వైద్యసిబ్బందిపై చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తూ విజ్ఞప్తి చేస్తున్నారు.

## ఈ నెల 4న జిల్లా ఉపాధి కార్యాలయంలో జాబ్ మేళా

### జిల్లా ఉపాధి అధికారి వందన

**సంగారెడ్డి మున్సిపాలిటీ, నవంబర్ 3, ప్రభాతవార్త:** ఈ నెల 4న జిల్లా ఉపాధి కార్యాలయంలో జాబ్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి అధికారి వందన గురువారం నాడొక ప్రకటనలో తెలిపారు. సెన్సా కోర్ మెడికల్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలో వంద ఉద్యోగాలు భర్తీ చేయనున్నట్లు తెలిపారు. ఎగ్జిక్యూటివ్ అకౌంట్స్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్, అసెంబ్లర్, జూనియర్ కెమిస్ట్, డ్రైవర్, టెస్టర్ ఉద్యోగ ఖాళీలు ఉన్నాయని తెలిపారు. ఎస్ఎస్‌సి, ఇంటర్ డిగ్రీ, ఐటిఐ, ఐటిఐ డిప్లమా, బీఎస్సీ కెమిస్ట్రీ, ఎమ్మెస్సీ కెమిస్ట్రీ, బీటెక్ ఇతర ఏదేని డిగ్రీ ఉత్తీర్ణత కలిగిన అభ్యర్థులు అర్హులని తెలిపారు. వేతనం 13వేల నుండి 25 వేల వరకు ఉంటుందన్నారు. జాబ్ లోకేషన్ సంగారెడ్డి, హైదరాబాద్ లలో ఉంటుందని తెలిపారు. ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు విద్యార్హతల సర్టిఫికెట్స్ జిరాక్స్ ప్రతులు, ఆధార్ కార్డు, పాన్‌కార్డు, బ్యాంక్ పాస్‌బుక్, పాస్ ఫోర్ట్ సైజ్ ఫోటోతో ఈ నెల 4న ఉదయం 10:30 గంటలకు సంగారెడ్డి బైపాస్ రోడ్‌లో గల పాత డిఆర్డిఏ (వెలుగు ఆఫీస్) కార్యాలయంలో గల జిల్లా ఉపాధి కార్యాలయంలో నిర్వహించు జాబ్ మేళాకు నేరుగా హాజరుకావాలని ఆమె సూచించారు. ఇట్టి అవకాశాన్ని జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

## ఆన్‌లైన్‌లో దరఖాస్తుల స్వీకరణ

**సంగారెడ్డి మున్సిపాలిటీ, నవంబర్ 3, ప్రభాతవార్త:** ట్రైకార్, గిరిజన సంక్షేమ శాఖ, తెలంగాణ ప్రభుత్వం సిఎం ఎస్టీ ఎంటర్ ప్రేన్యూర్ షిప్, ఇన్నోవేషన్ పథకం క్రింద ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ (ఐఎస్‌బి), సంగారెడ్డి 2022-23 ఆర్థిక సంవత్సరము ద్వార సామార్థ్యాల పెంపుదల శిక్షణ, పరిశ్రమ/ వ్యాపారాల ఏర్పాటుకు ట్రైకార్ ద్వార ఆర్థిక సహాయం అందించుట కొరకు ఆసక్తి, అర్హత కలిగిన గిరిజన ఔత్సహిక పారిశ్రామికి వేత్తల నుండి ఆన్‌లైన్ ద్వార దరఖాస్తులు కోరనైనది. దరఖాస్తులు సమర్పించవల్సిన చివరి తేది: 5-11-2022, వరకు పొడగించడం జరిగింది. పూర్తి వివరాలకు జిల్లా గిరిజన

# ఉపాధి హామీలో అవినీతి కుంభకోణం

- ప్రజా ప్రతినిధులు, ఉపాధిహామీ సిబ్బంది చేతివాటం
- పెద్దమొత్తంలో నిధుల గోల్మాల్
- గతంలో ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయగా దర్యాప్తు అంతంత మాత్రమే
- 13వ విడత సామాజిక తనిఖీలో వెలుగు చూసిన అవినీతి


ఉపాధి నిధుల గోల్మాల్‌పై ప్రజాప్రతినిధులను నిలదీస్తున్న గ్రామస్థులు

**కౌడిపల్లి, నవంబర్ 3, ప్రభాతవార్త :**

ఉపాధిహామీ పథకం ప్రవేశపెట్టిన వలస కూలీల నివారణ నిమిత్తం కేంద్ర ప్రభుత్వం పెద్ద మొత్తంలో నిధులు మంజూరు చేస్తే ప్రజాప్రతినిధులు, ఉపాధిహామీ సిబ్బంది కుమ్మకై పెద్ద మొత్తంలో జరిగిన అవినీతి కుంభకోనం 13వ విడత సామాజిక తనిఖీలో వెలుగులోకి వచ్చింది. కౌడిపల్లి మండలానికి సంబంధించి ఎంపిడీవో కార్యాలయం ఆవాలు ముంగిట డిఆర్‌డివోపిడి శ్రీనివాస్ సమక్షంలో 2019 మార్చి నుంచి మార్చి 2022 వరకు జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా మండలంలోని 29 గ్రామ పంచాయతీలలో రూ.22.23 కోట్ల పనులు జరిగినట్లు తెలిపింది. మార్చి 2019 నుంచి గ్రామీణ జాతీయ ఉపాధి హామీ పథకంలో ఫీల్డ్ అసిస్టెంట్లను ప్రభుత్వం పక్కకు పెట్టి పంచాయతీ కార్యదర్శుల ద్వారా పని చేయగా ఇదే అదనుగా భావించిన ఈజీఎస్ టెక్నికల్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులతో ప్రజాప్రతినిధులు కలిసి అవినీతికి పాల్పడినట్లు సమాజిక తనిఖీలో బట్టబయలు అయింది. సామాజిక తనిఖీ డిఆర్‌పీలు, విఎస్ఏలు ఆయా గ్రామాల్లో నిర్వహించిన తనిఖీలో భారీ మొత్తంలో అవినీతికి పాల్పడినట్లు రుజువు అయింది. 13వ విడత ప్రజాదర్బారులో మండల వ్యాప్తంగా నిర్వహించిన 22 కోట్ల పనులకు సంబంధించి ఉపాధ్యాయుని సిబ్బంది ఏపీఓ టెక్నికల్ అసిస్టెంట్లకు రూ.92,500లు జరిమానా విధించింది. రూ.2,36,979లను రికవరీ చేశారు. కాగా ఒక కొటాల గ్రామ పంచాయతీకి సంబంధించి రూ.20,57లక్షల నిధులు ప్రజాప్రతినిధులు ఉపాధిహామీ సిబ్బంది కుమ్మక్కై స్వాహా చేసినట్లు తెలింది. కొట్టాల గ్రామంలో గత రెండేళ్ల క్రిందట హరి తహాతరం కింద 49 వేల మొక్కలు నాటి వాటి సంరక్షణ నిమిత్తం నీటిని ట్యాంకర్ల ద్వారా పోయించినందుకు గాను లింగంపల్లి గ్రామానికి చెందిన గొల్ల కొమురయ్యకు రూ.16,37లక్షల డబ్బులు ఆయన ఖాతాలో జమ చేయబడింది. కాగా అప్పట్లోనే గ్రామ సర్పంచ్‌కి రూ.2 లక్షల డబ్బులు ఆయన ఖాతాలో జమ చేయబడింది. కాగా అప్పట్లోనే గ్రామ సర్పంచికి రెండుల లక్షలు, ఉపసర్పంచ్‌కు 1లక్షా, రికార్డులు చేయడానికి సహకరించిన ఫీల్డ్ అసిస్టెంట్‌కు రూ.2 లక్షలు, టెక్నికల్ అసిస్టెంట్‌కు రూ.1.5లక్షలు, గొల్లకొమురయ్య ఇచ్చినట్లుగా తెలియజేశారు. అదేగ్రామానికి చెందిన చెరువుల పూడికతీతకుగాను ఉపయోగించిన ప్రభుత్వ నిధులతో రూ.4.20లక్షలు గోల్మాల్ అయినట్లు ఆడిటర్ అధికారులు ధ్రువీకరించారు. తెలంగాణ రాష్ట్రంలో ఉపాధి హీమీ ఫీల్డ్ అసిస్టెంట్లు చేపట్టిన ధర్నాకు గాను ప్రభుత్వం వారిని పక్కన పెట్టివారి స్థానంలో పంచాయతీ కార్యదర్శులను నియమించి పనులు చేయించగా పెద్ద మొత్తంలో పంచాయతీ కార్యదర్శులు జాబ్ కార్డులను మంజూరు చేసి చనిపోయిన వారిపైన సైతం ఉపాధిహీమీ పనులు చేసినట్లు వారి ఖాతాలో డబ్బులు జమ చేసినట్లు సామాజిక తనిఖీలో అవినీతి బయటపడింది. 13వ విడత సామాజిక తనిఖీకి నియమించబడిన డిఆర్పిలకు వారి బృంద నాయకుడికి ఉపాధి హామీ సిబ్బంది పెద్ద మొత్తంలో లంచాలు ఇచ్చి అడిటింగ్ న్యాయబద్ధంగా జరగకుండా చేయించారని గ్రామస్తులు ఆరోపించారు. కేవలం ఒక గ్రామంలోనే 20లక్షల కుంభకోణం బయటపడితే మండల వ్యాప్తంగా ఉన్న 29 గ్రామ పంచాయతీలలో జాతీయ ఉపాధిహామీ పథకం కింద ఎన్ని లక్షల కుంభకోణం బయటపడుతుందో అర్థం కాని ప్రశ్నగా మిగిలిపోయిందని పలువురు మేధవులు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఉపాధి హామీ నిధులు గోల్మాల్ విషయమై కొట్టాల గ్రామాన్ని సందర్శించి అవినీతికి పాల్పడుతున్నట్లుగా ఆరోపణ గురవుతున్న ప్రజాప్రనిధులను, ఫీల్డ్ అసిస్టెంట్ స్బిందిని సంప్రదించి వివరణ కోరగా పొంతనలేని సమాధాలు చెప్పి దాటవేశారు.

## ముగిసిన కాంగ్రెస్‌పార్టీ భారత్ జోడో పాదయాత్ర

- పేరుకే పాదయాత్ర.. వినతులు విన్నవించడానికి ఆవకాశం కల్పించని నాయకులు
- భద్రత పేరుతో రాహుల్‌గాంధీ దరిదాపుల్లోకి సామాన్యులను రానివ్వని అధికారులు


పాతయాత్ర చేస్తున్న రాహుల్‌గాంధీతో ప్రజలు

**సంగారెడ్డి నవంబరు 3 ,ప్రభాతవార్త:** సంగారెడ్డిజిల్లాలో భారత్‌జోడో యాత్ర రెండవరోజు గురువారం కొనసాగింది. సంగారెడ్డి నియోజకవర్గంలో ప్రారంభమైన పాదయాత్ర సాయంత్రానికి అందోల్ నియోజకవర్గంలోకి, ప్రవేశించింది. గురువారం ఉదయం ఆరుగంటల ప్రాంతంలో ప్రారంభమై పాదయాత్ర పదిగంటల వరకు సంగారెడ్డి సమీపంలోని శిల్పారామంకు చేరుకుంది. సాంయత్రం నాలుగు గంటల వరకు విశ్రాంతి తీసుకున్న రాహుల్ అనంతరం పాదయాత్ర మొదలు పెట్టి సుల్తాన్‌పూర్ సమీపంలోని జెఎన్‌టియు వరకు కొనసాగించారు. గణేష్‌గడ్డ నుండి ప్రారంభమైన, యాత్ర చెర్యాల్, కంది, పోతిరెడ్డిపల్లి చౌరస్తా, సిఎస్ఐచర్చి ఐబి, కొత్తబస్టాండ్, రైతుబజార్, పాతబస్టాండ్ అటు నుండి శిల్పారామం వరకు సాగింది. నియోజకవర్గంలోనికి ప్రవేశించిన పాదయాత్రకు స్థానికులు ఘనంగా స్వాగతం పలికారు. భారత్‌జోడో యాత్రలో కాంగ్రెస్‌నేత రాహుల్‌గాంధీతో పాటు, పిసిసి అధ్యక్షులు రెవంత్‌రెడ్డి, స్థానిక ఏమ్మెల్యే జగ్గారెడ్డి, డిసిసి అధ్యక్షురాల నిర్మాలజగ్గారెడ్డి, మధ్యప్రదేష్ మాజీ ముఖ్యమంత్రి దిగ్విజయ్‌సింగ్, మాజీ మంత్రులు షబ్బీర్‌అలీ, పోన్నాల అక్ష్మయ్య, సుదర్శన్‌రెడ్డి, నాయకులు మల్లురవి, కుసుమకుమార్, ఎమ్మెల్యే సీతక్కలు పాల్గొన్నారు. సంగారెడ్డిలోని ప్రధాన రహదారి పక్కన ఎంపికచేసిన చోట్ల చిన్నవేదికలు ఏర్పాటు చేశారు. వివిద చోట్ల ఆయా వర్గాల ప్రజలు సాంప్రదాయ పద్దతిలో స్వాగతం పలికారు. చెరువుకట్ట సమీపంలోని ఆయ్యప్ప దేవాలయంను రాహుల్‌గాంధీ సందర్శించారు. పాదయాత్ర విజయవంతం చేయడానికి కాంగ్రెస్‌పార్టీ తలమునకలు అయినట్లు కనిపించింది.

### నిరాశ పరిచిన రాహుల్ పాదయాత్ర

కాంగ్రెస్ పార్టీ ఏంతో అట్టహసంగా చేపట్టిన భారత్‌జోడో పాదయాత్ర సంగారెడ్డి నియోజవర్గంలో నిరాషపరిచిందని ప్రజలు చర్చించుకోవడం కనిపించింది. యాత్ర అట్టహసంగా సాగినా తమ సమస్యలు తెలుపుకోవడానికే ఆవశాశం లేకుండా పోయిందని పలువురు వాపోయారు. తమ సమస్యను వివరించుదామని, లేదా రాతపూర్వకంగానైనా ఇస్తామనుకుంటే ఆవకాశామే లేకుండా పోయిందని పలువురు తెలిపారు. రొడ్డుకిరువైపులా వందలాది మంది ఉన్నప్పటికి అందులో యాత్రను చూడటానికి వచ్చిన వారు కొందరైతే , తమ సమస్యను రాహుల్‌గాంధీకి వివరించుదామని వచ్చిన వారు కొందరు. రాహుల్‌గాంధీ చెతులు ఊపుకుంటా పోవడమే తప్ప తమ సమస్యలు తెలుసుకునే ప్రయత్నామే చేయలేదని సంగారెడ్డికి చెందిన ఒక దినసరి కూలీ తెలిపారు. తామ నిత్యం ఎదుర్కొంటున్న రైతాంగ సమస్యలు తెలిపుదామంటే విన్నవించుకునే ఆవకాశమే ఇవ్వకుండా, యాత్ర సాగిపోయిందని ఒక రైతు వాపోయాడు, వైఎస్ రాజశేఖర్‌రెడ్డి చేసిన పాదయాత్రకు, ఈయాత్రకు చాల వ్యత్యాసం ఉన్నదని ఆరైతు తమ ఆవేధనను వెళ్ళదీసుకున్నాడు. తమ సమస్యను వివరించడానికి ఏంత ప్రయత్నించినప్పటికి భద్రత కారణాలు పేరుతో తమను రాహుల్‌గాంధీ దరిదాపుల్లో రాన్విలేదని ఆరైతు వాపోయాడు. నేను కాంగ్రెస్ అభిమానిని, అయిన తాను తీవ్రనిరాశ చెందానని, సమస్యలు తెలసుకొవడానికి చేట్టిన యాత్రలాగ కనిపించలేదని అతను మనసలోని మాటను వెల్లడించాడు. పాదయాత్ర సందర్భంగా సమస్యలు తెలుపు కోవడానికి ఆవకాశంలేని వారు ,శిల్పారామంలో విశ్రాంతి తీసుకోవడానికి ఆగిన, రాహుల్‌గాంధీని కలుద్దామని శిల్పారామంవద్దకు వచిచ్చ తమ సమస్యను వివరించడానికి వెళ్ళీనా తమకు నిరాషే ఏదురైందని పలువురు తమ ఆవేదనను వెలుబుచ్చారు. తమను లోనికి వెళ్ళనివ్వాలని తమ సమస్యలు వివరించుకుంటమని, అక్కడ ఉన్న పోలీసుకులతో ఎంత విన్నవించుకున్న ఆవకాశం ఇవ్వలేదని పలువరు తెలిపారు. తమను లోనికి అనుమతించాలని పోలీసులతో వాగ్వివాదానికి దిగడం కనిపించింది. భారత్‌జోడో యాత్రకు ప్రజలు తరలివచ్చినా, సమస్యలను వివరించడానికి ఆవకాశం కల్పించి ఉంటే బాగుండేదని పలువురు అనడం కనిపించింది.


ట్రైనీ కలెక్టర్లతో మాట్లాడుతున్న ఎంపిపి మానససుభాష్

## అభివృద్ధి కార్యక్రమాలపై ఆరా

**హుస్నాబాద్, నవంబరు3, ప్రభాతవార్త :** హుస్నాబాద్ మండలంలోని నాగారం గ్రామంలో గత నాలుగు రోజులుగా గ్రామంలో జరిగిన అభివృద్ధి పనులతో పాటు సంక్షేమ పథకాల అమలు తీరును ట్రైనీ కలెక్టర్లు గ్రామ ప్రజల అభిప్రాయాలను సేకరిస్తున్నారు. ఈ నేపథ్యంలో గురువారం రోజున హుస్నాబాద్ ఎంపిపి లకావత్ మానససుభాష్ గ్రామాన్ని సందర్శించి శిక్షణలో భాగంగా తమ మండలానికి ట్రైనీ ఐఎఎస్ అధికారులు రావడం సంతోషంగా ఉందన్నారు. గ్రామంలో వారి కల్పించిన సౌకర్యాలు ఎలా ఉన్నాయని వారిని అడిగి తెలుసుకున్నారు. అంతేకాకుండా మండలాన్ని మరింద అభివృద్ధి చేసేందుకు ఎలాంటి కార్యక్రమాలు చేయాలని వారిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బత్తుల సునిత శ్రీనివాస్‌తో పాటు మండల ప్రజాపరిషత్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రైస్ మిల్లర్లతో అడిషనల్ కలెక్టర్ సమీక్ష

**సిద్దిపేట ప్రభాతవార్త ప్రతినిధి :**

సిద్దిపేట అడిషనల్ కలెక్టర్ పి శ్రీనివాస్‌రెడ్డి గురువారం రోజున జిల్లాలోని రైస్ మిల్లర్లతో కలెక్టర్ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మిల్లర్లందరూ 2021-22 సంవత్సరానికి సంవత్సరం వానాకాలానికి సంబందించి ఫుడ్ కార్పోరేషన్ కు ఇవ్వాల్సిన బాకీ మొత్తం బియ్యాన్ని ఈనెల 30తేదీ లోపు అప్పగించాలని ఆదేశించారు. తేదీ దాటితే బియ్యాన్ని తీసుకోక పోగా ప్రభుత్వ నిబందనల ప్రకారం ఇవ్వాల్సిన బియ్యానికి 125 శాతం రికవరీ చేయడం జరుగుతుందన్నారు. అంతేకాకుండా 2022-23కు సంబందించిన ఖరీఫ్ ధాన్యం కొనుగోలు సాఫీగా జరిపేందుకు ప్రతీ మిల్లర్ సహకరించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా పౌరసంబదాల శాఖ అధికారి హరీష్, సివిల్ సప్లయ్ తహశీల్ధార్‌లు పాల్గొన్నారు.

## ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు

### జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి


అధికారులతో మాట్లాడుతున్న అడిషనల్ కలెక్టర్

**సిద్దిపేట ప్రభాతవార్త ప్రతినిధి :** టిఎస్‌పిఎస్సి ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ అర్హత పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి సంబందిత అధికారులను ఆదేశించారు. గురువారం రోజున సిద్దిపేటలోని కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ సందర్భంగా నిర్వహించే పరీక్షకు జిల్లా కేంద్రంలోని ఇందూర్ ఇంజనీరింగ్ కళాశాలలో సెంటర్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ పరీక్షకు ఎలాంటి ఆటంకం వాటిల్లకుండా ఉండేందకు జిల్లా రెవేన్యూ, రవాణా, పోలీస్, వైద్యశాఖ అధికారులు తగిన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా అడిషనల్ డిజిపి సంపెపోగు మహేందర్, డిఆర్‌వో చెన్నయ్య, డిఎంమెచ్‌వో కాశీనాథ్, కలెక్టర్ ఏవో అబ్దుల్ రహ్మన్‌తో పాటు ఉన్నారు.

## బండి సంజయ్ అక్రమ అరెస్టుపై బిజెపి నాయకుల నిరసన


బండి సంజయ్ అక్రమ అరెస్ట్‌కు నిరసనగా రోడ్డుపై బైఠాయించిన జిల్లా బీజేపీ శ్రేణులు

**సంగారెడ్డి మున్సిపాలిటీ, నవంబర్ 3, ప్రభాతవార్త:** భారతీ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ అక్రమ అరెస్టుకు నిరసనగా బిజెపి సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు నరేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో గురువారం నాడు సంగారెడ్డిలో రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఎం నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ బండి సంజయ్ ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. మునుగోడులో రాజగోపాల్‌రెడ్డి విజయం ఖాయమని చెప్పారు. వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి వస్తుందన్నారు. మునుగోడులో ప్రభుత్వం అధికార దుర్వినియోగం చేస్తుందని విమర్శించారు. టీఆర్ఎస్ పార్టీ చేస్తున్న అక్రమాలను ప్రజలు గమనిస్తున్నారని, తిరుగుబాటు మొదలైన మునుగోడులో బీజేపీకి ఓట్లు వేస్తున్నారని చెప్పారు. మునుగోడులో స్తానిక బీజేపీ నాయకులను, కార్యకర్తలను అకారణంగా అరెస్టులు చేస్తూ.. నానా ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మునుగోడు ప్రజలు టీఆర్ఎస్ పార్టీని ఓడగొడుతున్నారనే అభద్రతా భావంతో బీజేపీ పార్టీ నాయకులు, కార్యకర్తలపై దాడులు, అక్రమ అరెస్టులకు తెగబడుతున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి హన్మంత్‌రెడ్డి, జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు అశ్వంత్, పట్టణ పార్టీ అధ్యక్షులు రవిశంకర్, కంది మండల అధ్యక్షులు నర్సింహ్మారెడ్డి, కౌన్సిలర్ నాగరాజు, నాయకులు వాసు, మురళీధర్‌రెడ్డి, బిక్షపతి, లక్ష్మీ, మీనా గౌడ్, సాయికిరణ్, సిహెచ్ వినోద్, పోలీస్ శేఖర్, విక్రమ్, శంకర్, చందు, అవన్, కృష్ణకాంత్, శ్రీకాంత్ తోపాటు జిల్లా పార్టీ, మండల నాయకులు, కార్యకర్తలు నిరసనలో పాల్గొన్నారు.

## రైలు కింద పడి వ్యక్తి ఆత్మహత్య

జహీరాబాద్, నవంబరు 3, ప్రభాతవార్త:

ఆనోరోగ్యంతో అవస్థలు పడుతూ జీవితంపై విరక్తి చెందిన వ్యక్తి రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్న సంఘటన గురువారం సాయంత్రం జహీరాబాద్ సమీపంలో చోటు చేసుకుంది. స్థానికుల సమాచారం ప్రకారం... నియోజకవర్గంలోని మొగుడంపల్లి మండలం పరిధిలోని విట్టు నాయక్ తండాకు చెందిన శంకర్ (50) గత కొంత కాలంగా అనారోగ్యంతో అవస్థలు పడుతూ వస్తున్నాడు. ఆరోగ్యం కుదుట పడకపోతుండటంతో జీవితంపై విరక్తి చెంది గురువారం సాయంత్రం జహీరాబాద్ రైల్వే స్టేషన్ సమీపంలో బీదర్ వైపు వెళుతున్న రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. వికారాబాద్ రైల్వే పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించి పంచనామ నిర్వహించారు. పోస్టుమార్టం నిమిత్తం శవాన్ని జహీరాబాద్ ఏరియా ఆస్పత్రికి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వివరించారు.

## భారత్ జోడో యాత్ర కరపత్రం ఆవిష్కరణ

**నిజాంపేట, నవంబర్ 3, ప్రభాతవార్త :** మండల కేంద్రంలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో గురువారం భారత్ జోడో యాత్ర కరపత్రాన్ని ఆవిష్కరించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర మెదక్ జిల్లాలో ప్రవేశిస్తున్న నేపథ్యంలో పార్టీ నాయకులు పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి పంజా మహేందర్ మాట్లాడుతూ భారత సమైక్యత కోసం రాహుల్‌గాంధీ చేపట్టిన జోడో యాత్రను విజయవంతం చేసేందుకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నసీరొద్దిన్, ఉపాధ్యక్షుడు దాత్రిక మారుతి, అశోక్, నగేష్, ప్రశాంత్, వెంకట్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

## జోడో యాత్రకు బయలుదేరి వెళ్లిన కాంగ్రెస్ నాయకులు


రాహుల్ గాంధీ పాదయాత్రకు తరలి వెళ్తున్న కాంగ్రెస్ నాయకులు

**వెల్దుర్తి, నవంబర్ 3 ప్రభాతవార్త:** ఏఐసీసీ అగ్ర నాయకులు రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర సంగారెడ్డికి చేరుకున్న సందర్భంగా గురువారం మండల కేంద్రమైన వెల్దుర్తి నుండి కాంగ్రెస్ నాయకులు సంగారెడ్డికి భారీగా వాహనాలలో తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు.

**కొల్చారం మండలం నుంచి...**


రాహుల్ గాంధీ పాదయాత్రకు బయలుదేరి వెళ్తున్న కాంగ్రెస్ నాయకులు

**కొల్చారం, నవంబర్ 3 ప్రభాతవార్త:** ఏఐసీసీ అగ్ర నేత రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర సంగారెడ్డికి వచ్చిన సందర్భంగా మండల పరిధిలోని అన్నిగ్రామాలకు చెందిన కాంగ్రెస్ కార్యకర్తలు కొల్చారానికి చేరుకొని అక్కడి నుండి జై కాంగ్రెస్ అంటూ తరలి వెళ్లారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగులగారి మల్లేశంగౌడ్, జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి అనిల్, పైతర సర్పంచి వెల్మకన్నె సంతోష ఎల్లేశంలు మాట్లాడుతూ దేశ ఐక్యతకోసం రాహుల్‌గాంధీ తలపెట్టిన భారత్ జోడోయాత్ర విజయవంతంగా సాగుతుందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు గంగసాని మహేశ్వర్‌రెడ్డి, ముత్యంగారి గోవర్ధన్, యువత విభాగం మండల నాయకులు పట్లోరి అనిల్ కుమార్, చిలుక ప్రభాకర్, నవీన్, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు దాసు, ఏసు, రాజు, సంజీవులు, సోషన్ మీడియా మండల ఇంచార్జి నవీన్ కుమార్, తుక్కాపూర్ రాములు, మురళీ పంతులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## శివాలయంలో దీపారాధన

**కొల్చారం, నవంబర్ 2 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన కొల్చారంలోని శివాలయంలో కార్తీక మాసం పురస్కరించుకొని గురువారం సాయంత్రం వేళల్లో శివలింగానికి భక్తులు అభిషేకం, అర్చనలు, ప్రత్యేక పూజలు నిర్వహించి ధ్వజ స్తంభంతో పాటు శివాలయం ఆవరణలో దీపాలు వెలిగించారు. ఈ కార్యక్రమంలో వడ్ల ప్రభాకర్, కమ్మరి దశరథ్, మురళీ పంతులు తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడిగా కిశోర్


నూతన కమిటీని ఎన్నుకున్న దృశ్యం

**టేక్మాల్, నవంబరు 3, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నిమ్మ రమేష్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సంగమేశ్వర్‌గౌడ్ ఆధ్వర్యంలో నూతన కమిటీలను వేస్తున్నారు. బుధవారం కాంగ్రెస్ పార్టీ టేక్మాల్ పట్టణ కమిటీని సమీక్ష సమావేశంలో ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా భక్తుల కిశోర్, ఉపాధ్యక్షులుగా పట్నం రాములు, ఎరోళ్ల రమేష్, దేవేందర్, లక్ష్మీనారాయణ, ప్రధాన కారద్యర్శిగా మంగళి మల్లయ్య, కార్యదర్శిగా సజ్యాద్ పాషా, సంయుక్తా కార్యదర్శిగా కేశిరెడ్డి, కోశాధికారిగా సదాశివగౌడ్, సలహా కమిటీ సభ్యులుగా మోహన్, సుధాకర్, అడివప్ప, అంజయ్య, రవీందర్, పాపయ్య, లక్ష్మయ్య అమార్‌కిషన్ రమేష్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కాంగ్రెస్ పార్టీ పటిష్ట పరిచే క్రమంలో ఏఐసీసీ నాయకులు రాహుల్‌గాంధీ చేపడుతున్న జోడో యాత్రను కార్యకర్తలందరు విజయవంతం చేయాలని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు.

## బండి సంజయ్ అరెస్టు అన్యాయం

**-బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు బైండ్ల సత్యనారాయణ**

**పాపన్నపేట, నవంబరు 3, ప్రభాతవార్త:** బిజెపి రాష్ట్ర అధ్యక్షులు, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్‌ను అరెస్టు చేయడం అన్యాయమని పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు బైండ్ల సత్యనారాయణ ఆరోపించారు. గురువారం సత్యనారాయణ మాట్లాడుతూ బండి సంజయ్‌ను భేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. టిఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతున్న అవినీతి, అక్రమాలను ప్రజలు గమనిస్తున్నారని, వచ్చే శాసన సభ ఎన్నికల్లో టిఆర్ఎస్‌కు రాష్ట్ర ప్రజలు గుణపాఠం చెప్పడ్డం తథ్యమని, బిజెపి అధికారంలోకి రావడం తథ్యమన్నారు.

## జోడో యాత్రకు బయిలు దేరిన కాంగ్రెస్ నేతలు

**నర్సాపూర్, నవంబర్ 3, ప్రభాతవార్త:** టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి రాజిరెడ్డి ఆధ్వర్యంలో గురువారం రాజీవ్‌గాంధీ భారత్ జోడో యాత్రలో పాల్గొనేందుకు కాంగ్రెస్ నేతలు అధిక సంఖ్యలో బయిలు దేరారు. ఈ సందర్భంగా రాజిరెడ్డి మాట్లాడుతూ జోడోయాత్రతో కాంగ్రెస్‌పార్టీ మరింత బలోపేతం అవుతుందన్నారు. నర్సాపూర్, శివ్వంపేట, వెల్దూరి, కొల్చారం, కౌడిపల్లి ,చిలిపిచెడ్ మండలాలకుచెందిన కాంగ్రెస్ నాయకులు తరిలి వెళ్ళారు. ఈ యాత్ర పూర్తిగా విజయవంతం అవుతుందన్న ధీమాను ఆయన వ్యక్తం చేశారు. కాగా పసల్వాదిలో కార్నర్ మీటింగ్ లో ఏఐసిసి మాజీ అధ్యక్షులు రాహుల్ గాంధీ ప్రసంగిస్తారని తెలిపారు. ఈమేరకు భారత్ జోడో యాత్రలో పాల్గొని విజయవంతం చేయాలని టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి ఆవుల రాజెడ్డి పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో టిపిసి అధికార ప్రతినిధి ఆంజనేయులుగౌడ్ కాంగ్రెస్ నాయకులు తదితరులున్నారు.


భారత్ జోడో యాత్రకు బయిలు దేరిన కాంగ్రెస్ నేతలు తదితరులు


నిజాంపేటలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎంపిపి దేశెట్టి సిద్దరాములు


వెల్దుర్తిలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం


పాపన్నపేటలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న మల్లేశం

# రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు

**రామాయం పేట పిఎసిఎస్ చైర్మన్ బాదె చంద్రం**

**రామాయంపేట మున్సిపాలిటీ, నవంబర్ 2, ప్రభాతవార్త:** రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని అమ్మాలని రామాయంపేట పీఏసీఎస్ చైర్మన్ బాదె చంద్రం అన్నారు. గురువారం మండల పరిధిలోని దామరచెరువు గ్రామంలో సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతుల ధాన్యం దళారులచేతికి అందకుండా చేసేందుకే ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అంతేకాకుండా గిట్టుబాటు ధర కల్పించి పంట దళారులపాలుకాకుండా ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ పడాల శివప్రసాద్‌రావు, ఉప సర్పంచ్ దండు రమేష్, సొసైటీ సీఈవో పుట్టి నర్సింలు (గజ్జెల్), నాయకులు పాకాల చంద్రశేఖర్‌రావుతో పాటు గ్రామానికి చెందిన రైతులు పాల్గొన్నారు.

**రైతులు దళారులకు ధాన్యం అమ్మొద్దు : ఎంపిపి**

**నిజాంపేట, నవంబర్ 3, ప్రభాతవార్త :** దళారులను నమ్మి రైతులు మోసపోవద్దని ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాలలోనే విక్రయించాలని ఎంపీపీ దేశెట్టి సిద్దరాములు అన్నారు. నస్కల్, నందగోకుల్, రాంపూర్, నగరం, చల్మెడ, నందిగామ గ్రామాలలో ప్రాథమిక వ్యవసాయకేంద్రం రామాయంపేట ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను గురువారం ఆయన రామాయంపేట పీఏసిఎస్ చైర్మెన్ బాదె చంద్రంతో కలిసి ప్రారంభించారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో ఏ గ్రేడ్ ధాన్యానికి రూ.2060, బి గ్రేడ్ ధాన్యానికి రూ.2040 చొప్పున క్వింటాల్‌కు అందిస్తున్నారని చెప్పారు. ప్రజలు ధాన్నాన్ని ఆరబెట్టి తేమశాతం, పొల్లు లేకుండా తీసుకు రావాలని కోరారు. కార్యక్రమంలో రామాయంపేట పీఏసిఎస్ ఉపాధ్యక్షురాలు సులోచన, సీఈవో పుట్టి నర్సింలు, తెరాస మండల పార్టీ అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి, దుబ్బరాజ గౌడ్, నారాగౌడ్, రైతులు పాల్గొన్నారు.

**కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలి : డిఎస్‌వో**

**వెల్దుర్తి, నవంబర్3 ప్రభాతవార్త:** ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి మద్దతు ధర పొందాలని డీఎస్‌వో శ్రీనివాస్ అన్నారు. గురువారం మండలంలోని శెట్టిపల్లి, బండపోచాన్‌పల్లి, ఉప్పులింగాపూర్ గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో విక్ర యించి మద్దతు ధర పొందాలన్నారు. దళారులను నమ్మి మోసపోవద్దని అన్నారు. రైతుల ఖాతాల్లోనే డబ్బులను జమ చేయడం జరుగుతుందన్నారు. పీఏసీఎస్‌ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ అనంతరెడ్డి, టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు భూపాల్ రెడ్డి, ఎంపీడీవో జగదీశ్వరచారి, సీఈవో సిద్ధిరాములు, ఆత్మ కమిటీ చైర్మన్ ప్రతాప్‌రెడ్డి, కృష్ణారెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

**కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి**

**పాపన్నపేట, నవంబరు 3, ప్రభాతవార్త:** మండలకేంద్రంలో గురువారం సొసైటీ చైర్మన్ గునిశెట్టి మల్లేశం వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కేంద్రానికి తరలించిన ఏ గ్రేడ్ ధాన్యానికి రూ.2060, సాధారణరకం ధాన్యానికి రూ. 2040 అందచేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ గురుమూర్తిగౌడ్, తహసీల్దార్ మహేందర్, సొసైటీ డైరెక్టర్లు గజవాడ రాజేశ్వర్, పోతేదార్ రుక్మిణి మల్లన్న, సుంకరి క్రిష్ణ, మార్కెట్ కమిటి డైరెక్టర్ డి కిషన్‌రెడ్డి, కో-ఆప్షన్‌సభ్యులు గౌస్, ఉపసర్పంచ్ బాలరాజ, ఏఇఓ రజిత, నరేందర్, ఎస్.కిష్టాగౌడ్ పాల్గొన్నారు.


దామరచెర్వులో ధాన్యం కొనుగోలుకేంద్రాన్ని ప్రారంభిస్తున్న పిఏసిఎస్ చైర్మెన్ చంద్రం, సర్పంచ్ శివప్రసాద్‌రావు


మాట్లాడుతున్న డిపో మేనేజర్ రవిచందర్

## కొల్చారంలో 'ప్రజల వద్దకు ఆర్టీసీ'

**హాజరైన మెదక్ డిఎం రవిచందర్**

**కొల్చారం, నవంబర్ 3 ప్రభాతవార్త :** ప్రజల వద్దకు ఆర్టీసీ కార్యక్రమం కొల్చారంలోని గ్రామ పంచాయతీలో గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మెదక్ డిపో మేనేజర్ రవిచందర్ హాజరై మాట్లాడుతూ ఆర్టీసీ సేవలను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలన్నారు. అలాగే విద్యార్థులు బస్ పాస్ సౌకర్యం పొందాలని సూచించారు. ఆర్టీసీకి సంబంధించి ఏవైనా సమస్యలు ఉంటే చెప్పాలని ప్రజలను కోరగా బస్టాండ్‌లోకి బస్సులు కొన్ని రోజుల వరకు వచ్చాయని, ఇప్పుడు రావడ లేదని తెలిపారు. బస్టాండ్ శిథిలావస్థలో ఉందని, మరమ్మతులు చేపట్టాలని కోరారు. అంసానిపల్లి, జలాల్ పూర్, కొంగోడ్ మొదలైన గ్రామాల నుండి మండల కేంద్రంలో ఉన్న జూనియర్ కళాశాలలో చదువుకోవడానికి వచ్చే విద్యార్థులకు బస్సు సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. కొల్చారం బస్టాండ్ నుండి అరి కిలోమీటర్ దూరంలో ఎస్సీ కాలనీకి వెళ్లడానికి రోడ్డు మార్గం ఉన్నప్పటికీ బస్సులు ఆగడంలేదన్నారు. దీనిపై కాలనీ వాసులు డిపో మేనేజర్‌కు వినతి పత్రం అందజేశారు. తదనంతరం డిపో మేనేజర్ మాట్లాడుతూ త్వరలోనే ఈ సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి పునరావృతం కాకుండా చూస్తామని గ్రామ ప్రజలకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కండక్టర్ సంగమేశ్వర్, సర్పంచి ఉమా రాజాగౌడ్, ఉపసర్పంచి చెన్నయ్య, వార్డు సభ్యులు మహేశ్వర్‌రెడ్డి, కారోబార్ వడ్ల ప్రభాకర్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలి

**జిల్లా విద్యాధికారి రమేశ్**


ఆవంచ పాఠశాలను సందర్శించి పాఠశాల రికార్డులను పరిశీలించిన డిఈఓ రమేశ్ తదితరులు

**నర్సాపూర్, నవంబర్ 3, ప్రభాతవార్త:** విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని జిల్లా విద్యాధికారి రమేశ్ ఉపాధ్యాయులను ఆదేశించారు. గురువారం నర్సాపూర్ మండల పరిధిలోని ఆవంచ పాఠశాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని వివిధ రికార్డులను తొలిమెట్టు కార్యక్రమం, (ఎఫ్ఎల్ఎన్) క్లాస్ రూమ్‌ను, విద్యార్థుల ప్రగతి నమోదును ఆయన పరిశీలించారు. అనంతరం మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రమేశ్ మాట్లాడుతూ పాఠశాలను పరిశుభ్రంగా ఉంచాలని, విద్యార్థులకు నాణ్యమైన విద్య, అర్థమయ్యేరీతిలో బోధించాలని తదితర విషయాలను ఉపాధ్యాయులకు సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ధన్‌సింగ్, ఉపాధ్యాయుల తదితరులు పాల్గొన్నారు.


చిన్నశంకరంపేటలో నిరసన తెలుపుతున్న భాజాపా నాయకులు

## బండి సంజయ్ అరెస్ట్ అక్రమం

**చిన్నశంకరంపేట, నవంబర్ 3, ప్రభాతవార్త:** బండి సంజయ్‌ను పోలీసులు అరెస్ట్ చేయడం అక్రమమని భాజాపా కిసాన్ మోర్చా జిల్లా అధ్య క్షుడు జనగామ మల్లారెడ్డి అన్నారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌ను పోలీసులు అరెస్ట్ చేయడాన్ని నిరసిస్తూ మెదక్-చెగుంట రహదారిపై గురువారం నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం వారు మాట్లాడుతూ మునుగోడులో బిజెపి విజయం సాధిస్తుందనే అక్కసుతో నాయకులపై అక్రమ కేసులను బనాయిస్తున్నారని ఆరోపించారు. అక్కడ ఎలక్షన్ ప్రచారం ముగిసినప్పటికి తెరాస నాయకులు అక్కడే ఉంటూ ఓటర్లకు డబ్బులను పంచుతున్నప్పటికి పోలీసులు చోద్యం చూస్తున్నారని అన్నారు కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పోగుల రాజు, నాయకులు సురేష్ గౌడ్, నరేందర్‌రెడ్డి, సినియర్ నాయకులు వనం నర్సింలు, అశోక్, రాజు, మధు, కుమ్మరి స్వామి, ప్రవీణ్, వెంకన్న, సంతోష్ పాల్గొన్నారు.

**మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో**

## పశువుల సంత నిర్వహించాలి

**మార్కెట్ కమిటీ సర్వసభ్య సమావేశంలో తీర్మానం**

**నర్సాపూర్, నవంబర్ 3, ప్రభాతవార్త:** నర్సాపూర్ మున్సిపాలిటీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న పశువుల సంతను వ్యవసాయ మార్కెట్ కమిటీ నిర్వహించాలని గురువారం నర్సాపూర్ మార్కెట్ కమిటీ కార్యాలయంలో జరిగిన మార్కెట్ కమిటీ పాలక మండలి సర్వసభ్య సమావేశంలో సభ్యులందరు ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. అదేవిధంగా కొత్తగా నిర్మించి ప్రారంభానికి సిద్దంగా ఉన్న దుకాణ సముదాయాన్ని మార్కెట్లో అంతర్గత రోడ్ల కోసం ధర్మకంతం మార్చుట కొరకు తీర్మాణం చేశారు. ఈసందర్భంగా నర్సాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ అనసూయఅశోక్‌గౌడ్ మాట్లాడుతూ మార్కెట్ కమిటీ ఆదాయాన్ని పెంచేందుకు పాలక సభ్యులందరు సహకరించాలని కోరారు. ఈకార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ అనసూయ అశోక్‌గౌడ్ తో పాటు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ హబీబ్‌ఖాన్, డైరెక్టర్లు జ్ఞానేశ్వర్, శ్రీనివాస్‌రెడ్డి, సూరారం నర్సింలు, సాగర్, నర్సింహ్మారెడ్డి, నాగేశ్, దేవులానాయక్, మార్కెట్ కమిటీ కార్యదర్శి ఐశ్వర్య తదితరులు పాల్గొన్నారు.

**అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసంచేసినవారిని కఠినంగా శిక్షించాలి**

**-తెలంగాణ అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షుడు చిప్పల యాదగిరి**

**గజ్వేల్, నవంబర్ 3 (ప్రభాతవార్త):** గద్వాల్ జిల్లా ధారూరు మండలంలోని రేవులపల్లి గ్రామంలో అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని తెలంగాణ అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షుడు చిప్పల యాదగిరి డిమాండ్ చేశారు. గురువారం ఆయన మాట్లాడుతూ ప్రపంచ మేధావి, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్.అంబేద్కర్ విగ్రహం ధ్వంసం చేయడం దుర్మార్గపు చర్య అన్నారు. సమాజంలో కుల మత భేదాలు లేని మనుషులు అందరూ సమానమని చాటిన అంబేద్కర్ భావజాలాన్ని జీర్ణించుకోలేక దుశ్చర్యకు పాల్పడడం సిగ్గుచేటన్నారు. విగ్రహాన్ని ధ్వంసం చేసి ప్రజల్లో అశాంతిని నెలకొల్పేందుకు ప్రయత్నించడం నీతిమాలిన చర్య అని, గతంలో సైతం అదే జిల్లాలో అంబేద్కర్ విగ్రహం ధ్వంసానికి పాల్పడ్డారని అన్నారు. ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా దుండగులను కఠినంగా శిక్షించాలన్నారు.


ఖాజాపూర్‌లో కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తున్న చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి

## కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

**చిన్నశంకరంపేట, నవంబర్ 3, ప్రభాతవార్త:** రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలని మడూర్ సొసైటి చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. గురువారం మండల పరిధి ఖాజాపూర్ తండా, ఖాజాపూర్, శాలిపేట, గజగట్లపల్లి, మాందాపూర్ గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ రైతులకు ధాన్యం విక్రయించడంలో ఇబ్బందులు తలెత్తవద్దన్న ఉద్దేశంతో సీఎం కేసీఆర్ ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయించి మద్దతు ధర ఇస్తున్నారని అన్నారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని సూచించారు. కార్యక్రమంలో వ్యవసాయాధికారి శ్రీనివాస్, సర్పంచులు జంకుబాయి, నాగలక్ష్మి, సాయం పోచయ్య, మీనా, బిక్షపతి గౌడ్, ఎంపీటీసీ బాచుపల్లి యాదగిరి, నాయకులు రవిందర్, విఠల్ నాయక్, లాలునాయక్, సిద్దిరాములు, తీగుళ్ల స్వామి, రాజశేఖర్, బాలస్వామి, స్వామి, డైరెక్టర్లు రైతులు పాల్గొన్నారు.

## ఆర్థిక ఇబ్బందులతో యువకుడి ఆత్మహత్య

**చిన్నశంకరంపేట, నవంబర్ 3, ప్రభాతవార్త:** ఆర్థిక ఇబ్బందులతో యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల పరిధిలోని జంగరాయి గ్రామంలో గురువారం జరిగింది. ఎస్ఐ సుభాష్‌గౌడ్ కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన వెంకటేష్(32) స్వప్నలు వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. కొన్ని రోజులుగా ఆర్థిక ఇబ్బందులకు తోడు కుటుంబ కలహాలతో మనోవేదనకు లోనైన వెంకటేశం ఉదయం ఇంటి నుండి వెళ్లిన అనంతరం గవ్వలపల్లి శివారులోని ఓ చెట్టుకు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుడికి 5 సంవత్సరాలలోపు ఉన్న ఇద్దరు పిల్లలు ఉన్నారు. భార్య స్వప్న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సుభాష్‌గౌడ్ తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడికి తీవ్ర గాయాలు

**చిన్నశంకరంపేట, నవంబర్ 3, ప్రభాతవార్త:** రోడ్డు ప్రమాదంలో యువకుడికి తీవ్ర గాయాలైన సంఘటన మండల పరిధి అంబాజీపేట గ్రామ శివారులో జరిగింది. ఎస్ఐ సుభాష్‌గౌడ్ కథనం ప్రకారం... కామారెడ్డి జిల్లా అంచనూర్ గ్రామానికి చెందిన అజీమ్, హరీష్ గొర్రెలను కాచుకుంటూ అంబాజీపేట గ్రామంలో ఉంటున్నారు. బుధవారం మంద నుండి ఓ గొర్రె తప్పిపోగా హరీష్, మాదాపూర్ గ్రామానికి చెందిన మహిపాల్ వెతుక్కుంటూ చిన్నశంకరంపేటకు నడుచుకుంటూ వెళ్తున్నారు. ఈ క్రమంలో మెదక్ నుండి చెగుంట వెళ్తున్న కారు వేగంగా వచ్చి అజీమ్‌ను ఢీ కొట్టింది. దీంతో అతనికి తీవ్రగాయాలు కాగా స్థానికులు భాగ్యనగరంలోని ఓ ప్రవేటు ఆసుపత్రికి తరలించారు. అజాగ్రత్తగా కారు నడిపిన డ్రైవర్ తరుణ్‌పాల్ పై చర్యలు తీసుకోవాలని స్థానిక ఎస్ఐకి ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకోని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సుభాష్‌గౌడ్ తెలిపారు.

## చంపేస్తామని బెదిరింపు

**చిన్నశంకరంపేట, నవంబర్ 3, ప్రభాతవార్త:** భూమిలో అక్రమంగా పందుల గూళ్లను నిర్మిస్తుండగా అడ్డుకున్న తనను చంపేస్తామని బెదిరించిన సంఘటన మండల పరిధి సూరారం గ్రామంలో గురువారం చోటు చేసుకుంది. స్థానిక ఎస్ఐ సుభాష్ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం.... గ్రామానికి చెందిన ఎరుకల బిక్షపతికి సర్వే నంబర్ 16 అలో 9 గుంటల పొలం ఉంది. కొద్ది రోజులుగా ఎరుకల ఎల్లయ్య, కుమార్, రాము, లక్ష్మణ్, లక్ష్మీలు కలిసి పందుల గూళ్లను ఏర్పాటు చేయడానికి ప్రయత్నించారు. ఇది అడ్డుకొని గ్రామ పెద్దల సమక్షంలో మాట్లాడారు. మళ్లీ తిరిగి మంగళవారం నాడు పంది గూళ్ళను నిర్మిస్తుండగా బిక్షపతి వెళ్లి అడ్డుకొగా ఈ పొలంలోకి మళ్లీ వస్తే చంపేస్తామని బెదిరించినట్లు తెలిపారు. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## అక్రమ నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు

**మున్సిపల్ కమిషనర్ చాముండేశ్వరి**

**నర్సాపూర్, నవంబర్ 3, ప్రభాతవార్త:** అక్రమంగా నిర్మాణాలు చేపడితే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని నర్సాపూర్ మున్సిపల్ కమిషనర్ చాముండేశ్వరి అన్నారు. నర్సాపూర్‌లో అక్రమ నిర్మాణాలను మున్సిపల్ ఎన్‌ఫోర్స్‌మెంట్, వక్ఫ్‌బోర్డు ఇన్స్‌పెక్టర్ కొరడా ఝులిపించారు. గురువారం పట్టణంలో అక్రమంగా నిర్మించిన ఇండ్లను గుర్తించి కూల్చివేయడం జరిగింది. ఈసందర్భంగా చాముండేశ్వరి మాట్లాడుతూ నర్సాపూర్ మున్సిపాలిటీ పరిధిలో ఎవ్వరైనా అనుమతులు లేకుండా అక్రమంగా నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అంతేగాకుండా అక్రమ నిర్మాణాలను కూల్చివేయడం జరుగుతుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల తహశీల్దార్ ఆంజనేయులు, ఎస్ఐ గంగరాజు, ఆర్ఐ షరీఫ్ తదితర సిబ్బంది పాల్గొన్నారు.


నర్సాపూర్‌లో అక్రమంగా నిర్మించిన నిర్మాణాలు కూల్చి వేస్తున్న మున్సిపల్ ఎన్‌ఫోర్స్ మెంట్

# మతోన్మాదులను కఠినంగా శిక్షించాలి

**మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు వెన్న రాజు**

**హుస్నాబాద్, నవంబరు 3, ప్రభాతవార్త**

భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాలను కూల్చివేసే మతోన్మాద దుండగులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదుచేసి వారిని కఠిన ంగా శిక్షించాలని మాల మహానాడు సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు వెన్న రాజు అన్నారు. గురువారం రోజున హుస్నాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో మాల మహానాడు మండల అధ్యక్షుడు బురుగు కిష్టస్వామి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ మేధావి, రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ ప్రజలందరికీ సమానత్వం కోసం ఓటు హక్కు కల్పించారని, అనగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేశాడని గుర్తు చేశారు. దేశం కోసం తన ప్రాణాన్ని త్యాగం చేసిన గొప్ప వ్యక్తి అంబేద్కర్ అన్నారు. ఇలాంటి మహనీయుని విగ్రహాన్ని జోగులాంబ గద్వాల జిల్లాలోని ధరూర్ మండలం రేవులపల్లి గ్రామంలో అగ్రవర్గాలకు చెందిన మతోన్మాద దుండగులు విచక్షణ రహితంగా ధ్వంసంచేయడాన్ని తీవ్రంగా ఖండించారు. నిందుతులపై రాజ్యాంగ బద్ధంగా ఎస్సి, ఎస్టి అట్రాసిటీ కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో మాలమహానాడు ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు యాస శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి బందెల హరీష్, సీనియర్ నాయకులు కేడం కనుకయ్య, బురుగు సతీష్, జాల ఆగయ్య, దోమ ఆగయ్య, బాలయ్య, కేడం సంజీవ్, సదానందం, ఆనందం, రాజయ్య, దేవయ్య, శ్రీను, రమేష్, అనిత్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న మాలమహానాడు జిల్లా అధ్యక్షుడు వెన్న రాజు



ప్రమాణ స్వీకారం చేస్తున్న దృశ్యం

## పద్మశాలి సంఘం నూతన పాలక వర్గం ప్రమాణ స్వీకార మహోత్సవం

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:** జిల్లా కేంద్రంలో ఇందిరినగర్ పద్మశాలి సంఘం కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవం గురువారం పద్మశాలి సంఘంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి వార్డు కౌన్సిలర్లు హాజరైయారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు సామల విఠల్ మాట్లాడుతూ సంఘం అభివృద్ధికి అన్ని విధాల కృషి చేస్తానని, సంఘాన్ని అభివృద్ధి పథకంలో నడిపించడానికి నా సాయ శక్తుల ప్రయత్నిస్తానన్నారు. గతంలో పని చేసిన మాజీ అధ్యక్షుడు, గౌర అధ్యక్షులు సంఘం ఏర్పాటుకు, భవన నిర్మాణానికి కృషి చేశారని గుర్తు చేశారు. పద్మశాలి సంఘం గౌరవ అధ్యక్షుడు బూర మల్లేషం మాట్లాడుతూ సంఘం నిర్మాణంలో ఇప్పటి వరకు నావంతు కృషి చేశానని, ఇక ముందు శక్తి మేరకు పని చేస్తానని తెలిపారు. మా ఎన్నికకు సహకారించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు డాక్టర్ సతీష్, పట్టణాధ్యక్షుడు కాముని రాజేష్శం, కాలకుంట్ల కాలనీ అధ క్షుడు కృష్ణహరి, కే. రామేష్, నరసింహ, శ్రీనివాస్, మల్లేషం, నారాయణ, రంగయ్యలు, తదితరులు పాల్గొన్నారు.

## అధిక లాభాలు వచ్చే పంటలు సాగు చేసుకోవాలి

**-ఎంపిపి మాలోతు లక్ష్మిభీలునాయక్**



ఆయిల్‌ఫామ్ సాగును పరిశీలిస్తున్న ప్రజాప్రతినిధులు

**అక్కన్నపేట, నవంబరు 3, ప్రభాతవార్త :** రైతులు అధిక లాభాలు వచ్చే పంటలు సాగుచేసుకోవాలని అక్కన్నపేట ఎంపిపి మాలోతు లక్ష్మి భీలునాయక్, జడ్పిటిసి భూక్య మంగశ్రీనివాస్ అన్నారు. గురువారం అక్కన్నపేటలోని రైతు వేదికలో వ్యవసాయశాఖ అధికారులు రైతులకు ఆయిల్‌ఫామ్ సాగుపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా హాజరైన వారు మాట్లాడుతూ ఆయిల్ ఫామ్ సాగుతో రైతులు అధిక లాభాలు పొందవచ్చని, ఆయిల్‌ఫామ్ సాగుకు ప్రభుత్వం ఇస్తున్న రాయితీని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం ఆయిల్‌ఫామ్ సాగుచేస్తున్న రైతు పొలాన్ని సందర్శించి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆయిల్‌ఫెడ్ అధికారి శివప్రసాద్, మార్కెట్ చైర్మెన్ కాసర్ల అశోక్‌బాబు, సర్పంచ్ ముత్యాల సంజీవరెడ్డి, మండల వ్యవసాయ అధికారి భోగేశ్వరస్వామి, హెచ్‌వో రవళి, వ్యవసాయ విస్తరణ అధికారులు సబిహా, రంజిత్, ఐశ్వర్య, శేఖర్, సింధూజ, శ్రీలతతో పాటు వివిధ గ్రామల సర్పచ్‌లు రైతులు పాల్గొన్నారు.

## దళితబంధుతో ఆర్ధిక ప్రగతి సాధించాలి

**-హుస్నాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న**

**హుస్నాబాద్, నవంబరు 3, ప్రభాతవార్త :** దళితబంధుతో ఆర్థిక ప్రగతి సాధించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న అన్నారు. గురువారం ఎమ్మెల్యే వొడితల సతీష్‌కుమార్ సహకారంతో మంజూరైన దళిత బంధు లబ్దిదారాలు చంద్రగిరి లక్ష్మి హుస్నాబాద్‌లో శ్రీలక్ష్మి ఎంటర్‌ప్రైజేస్ ఫర్నిచర్ షాపు ఏర్పాటు ప్రారంభించగా ఈకార్యక్రమానికి మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశంలో అత్యంత పేదరికంలో ఉన్న దళితులు ఎవరిపై ఆధారపడి బతకకూడదనే ఉద్దేశంతో సిఎం కేసీఆర్ ఈ పథకాన్ని ప్రారంభించారని గుర్తు చేశారు. ఈ పథకం ద్వార దళితులు ఆర్థిక ప్రగతి సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ అయిలేని అనితశ్రీనివాస్‌రెడ్డి, కౌన్సిలర్లు భూక్య సరోజన, మ్యాదరబోయిన వేణుయాదవ్, మాజీ ఎంపిపి ఆకుల వెంకన్న, కోఆప్షన్ సభ్యులు శంకర్ రెడ్డి, అయూబ్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## మత్స్యకారులను ఆర్థికంగా నిలబెట్టాలన్నదే ప్రభుత్వ లక్ష్యం



చెరువులు చాపలు వదులుతున్న దృశ్యం

**హుస్నాబాద్, నవంబరు 3, ప్రభాతవార్త :** మత్స్యకారులను ఆర్థికంగా నిలబెట్టాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం అని రాములపల్లి గ్రామ సర్పంచ్ గ ంగం మదన్మోహన్‌రెడ్డి అన్నారు. గురువారం హుస్నాబాద్ మండలంలోని రాములపల్లి, మడద గ్రామాలకు సంబంధించిన ఉమ్మడి చెరువులో చేపపిల్లలను వదిలారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వాలు మత్స్యకారులను విస్మరించాయని, ప్రత్యేక తెలంగాణ ఏర్పడిన తర్వాత ప్రభుత్వం మిషన్ కాకతీయ కార్యక్రమం ఏర్పాటు చేసి చెరువుల పూటిక తీసి చెరువుల్లో నీటిని నింపడంతో పాటు ఉచితంగా మత్స్యకారులకు చేపపిల్లలు పంపిణీ చేయడం గొప్ప విషయమన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు గీకురు సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలుపై ఎందుకంతా అలసత్వం...

**హుస్నాబాద్ నవంబర్ 3, ప్రభాతవార్త :** మార్కెట్ యార్డులో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి నాలుగు రోజులు గడుస్తున్నా కొనుగోలు ప్రక్రియ ప్రారంభించకపోవడంపట్ల రైతులు నిరసన వ్యక్తం చేస్తూ ఆందోళన చేపట్టారు. గురువారం హుస్నాబాద్‌లోని మార్కెట్ యార్డుకు ధాన్యాన్ని తీసుకొచ్చి 4రోజులు గడుస్తున్న కాని కొనుగోలు చేయడం లేదని రైతులు వాపోయారు. ధాన్యాన్ని ప్రతి రోజు ఆరబెడుతూ తిరిగి సాయంత్రం కప్పువేస్తూ పడిగాపులు కాస్తున్నామన్నారు. రైతులు చూస్తూన్న ఆందోళనకు భారతీయ కిసాన్ సంఘ్ జిల్లా ఉపాధ్యక్షుడు కవ్వ వేణుగోపాల్‌రెడ్డి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వేణుగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ అధికారులు, ప్రజాప్రతినిధులు కొనుగోలు ప్రారంభించడంలో చూపించిన చిత్తశుద్ధి ధాన్యాన్ని కొనుగోలు చేయడంలో చూపించాలని డిమాండ్ చేశారు. యార్డులో కనీస సౌకర్యలు లేక రైతులు ఇబ్బందులు ఎదురుకోంటున్నారని, సమస్యలను చెప్పుకుందామంటే ఎవరూ అందుబాటులోలేరని అసహనం వ్యక్తంచేశారు. వెంటనే అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి కొనుగోలు ప్రక్రియను ప్రారంభించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రైతు సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసనలు చేస్తామని హెచ్చరించారు. నిరసనలో మండల అధ్యక్షుడు వెల్దండి రాజేంద్రప్రసాద్, కార్యదర్శి వరియోగుల అనంతస్వామి పాల్గొన్నారు.



మార్కెట్ యార్డులో నిరసన తెలుపుతున్న దృశ్యం

# జోడో యాత్రకు ప్రజల నుంచి అద్భుత స్పందన

**పిసిసి మాజీ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి**



మాట్లాడుతున్న ఉత్తమ్‌కమార్‌రెడ్డి

**సంగారెడ్డి నవంబరు 3 ,ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ చేపట్టిన భారత్ జోడో యాత్రకు ప్రజల నుండి అద్భుతంగా స్పందన లభిస్తోందని పిసిసి మాజీ అధ్యక్షులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. భారత్ జోడో పాదయాత్రలో పాల్గొన్న ఆయన గురువారం సంగారెడ్డి సమీపంలోని శిల్పారామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సవవేశంలో మట్లాడుతూ, ఐదు రాష్ట్రాలలో, 23 జిల్లాల్లో 57 రోజులలో పూర్తి చేయడం జరిగిందన్నారు. ఈ యాత్ర చరిత్రలో నిలిచిపోనుందని చెప్పారు. జోడో యాత్ర సందర్భంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ రోజు మైనార్టీ వర్గాల ప్రజలతో ముఖాముఖీ నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా వారు తమ సమస్యలను రాహుల్‌గాంధీ దీష్టికి తీసుకువచ్చారని అన్నారు. మైనార్టీ విద్యా సంస్థల మూత, యువకులపై కేసులతో ఇబ్బందులకు గురచేయడం, రిజర్వేషన్ల సమస్యల గురించి వివరించడం జరిగిందని అన్నారు. వారందరికి రాహుల్‌గాంధీ న్యాయం చేస్తామని భరోసా ఇచ్చారని చెప్పారు.

1990 సంవత్సరంలో సద్భావన యాత్ర సందర్భంగా చార్మినార్ వద్ద రాజీవ్‌గాంధీ ఆవిష్కరించిన చోటే, రాహుల్‌గాంధీ నవంబర్ 1న జెండాను ఆవిష్కరించారని ఇది అద్భుత ఘట్టమని గుర్తు చేశారు. రాహుల్‌గాంధీపై మంత్రి కెటిఆర్ ఆరోపణలు చేయడమంటే, సూర్యునిపైకి ఉమ్మివేస్తే ఎట్లా ఉంటదో అట్లా ఉంటుందని బదులిచ్చారు. మంత్రి జగదీష్‌రెడ్డి కూడ రాహుల్‌గాంధీపై విమర్శించడంపై అడిగిన ప్రశ్నకు ఆయన బదులిస్తూ ఇది పెద్ద జోకని ఏద్దేవా చేశారు. సమావేశంలో మాజీ మంత్రి పోన్నాల లక్ష్మయ్య, నాయకులు కుసుమకుమార్, నిజమొద్దిన్, గాలీఅనిల్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# పట్టణాభివృద్ధికి పనిచేయాలి : ఎమ్మెల్యే



సమస్యలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే రఘునందన్‌రావు

**దుబ్బాక, నవంబర్ 3, ప్రభాతవార్త:** కాంట్రాక్టర్లకు వత్తాసుపలకకుండా పట్టణాభివృద్ధి కోసం పని చేయాలని ఎమ్మెల్యే రఘునందన్ రావు అన్నారు. దుబ్బాక ట్టణంలో 17వ వార్డులో నెల కొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని మున్సిపల్ కమిషనర్ గణేష్‌రెడ్డిని ఎమ్మెల్యే రఘునందన్‌రావు గురువారం ఆదేశించారు. వార్డులో పర్యటించిన ఎమ్మెల్యేకు వార్డు సమస్యలను తెలిపారు. స్పందించిన ఎమ్మెల్యే సమస్యల పరిష్కారానికి కమిషనర్‌కి పోన్‌లో మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికి చేస్తున్న చర్యలను అడిగి తెలుసుకున్నారు. వార్డులోని నూతన మురికి కాల్వల నిర్మాణం చేపట్టాలని, సిసి రోడ్లు, తాగు నీరు, పాత స్తంబాల స్థానంలో కొత్తవి ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పట్టణంలో పైన పైన పనిచేస్తున్న కాంట్రాక్టర్లకు వత్తాసుపలకకుండా పట్టణాభివృద్ధికి పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్రకార్యవర్గ సభ్యులు అంబాటి బాలేష్‌గౌడ్, రాష్ట్ర స్పోర్ట్స్ కన్వీనర్ దూలం వెంకట్ గౌడ్, 3 వార్డు కౌన్సిలర్ మాల్లా రెడ్డి, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి కిష్టంగారి సుబాష్ రెడ్డి, నాయకులు బిక్షపతి, దేవిరెడ్డి, శ్రీనివాస్, వంశి, బంద్రి, సుంకోజి ప్రవీణ్ కుమార్, సంజీవ్, రాజు, నిహాల్ గౌడ్, నాయకులు పాల్గొన్నారు.

**బాధిత కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే పరామర్శ**

దుబ్బాక పట్టణంలో 18వ వార్డులోని సుంకొజు సత్యనారాయణ చారి, అంబాటి రాజా గౌడ్, 17వ వార్డులోని బిజెపి కార్యకర్త పెంటం నవీన్ తండ్రి పోషయ్య, ఉల్లెంగుల నర్సవ్వలు ఇటీవలే వివిధ కారణాలతో మృతి చెందిన కుటుంబ సభ్యులను గురువారం ఎమ్మెల్యే రఘునందన్‌రావు పరామర్శించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మృతుల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. వీరి వెంట బిజెపి నాయకులు ఉన్నారు.

## మృతుల కుటుంబాలకు పరామర్శ

**పెద్దేముల్, నవంబర్ 3, ప్రభాతవార్త:** వికారాబాద్ జిల్లాలోని కెరెళ్ళి–బాచారం వద్ద జరిగిన రొడ్డు ప్రమాదంలో నలుగురు మృతిచెందగా, ఏడు గురికి గాయాలయ్యాయి. దీంతో గురువా రం మృతుల కుటుంబాలను రాష్ట్ర బిసి కమీషన్ సభ్యులు శుభప్రద్ పగటేల్, తాండూరు రూరల్ సిఐ రాంబాబు పరామర్శించారు. ప్రమా దానికి కారణమైన లారీ డ్రైవర్‌ను పోలీసుల అదుపులో తీసుకున్నట్లు ఎస్ఐ అబ్దుల్ రవూఫ్ తెలిపారు. మృతులకుటుంబాలను పరామర్శించిన వారిలో టిఆర్ఎస్ మండలపార్టీ మాజీ అధ్యక్షుడు ఎస్.నారాయన్‌రెడ్డి, మదనంతాపూర్, రెగొండి సర్పంచ్‌లు గోవర్ధన్, హైదర్, రవి నాయక్, మాణ్యానాయక్, రవి రాథోడ్, పాండు నాయక్, సయ్యద్ ఇబ్రాహీం తది తరులు పాల్గొన్నారు.

### నిందితుడికి కఠిన శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలి : ఎమ్మెల్యే

**కొడంగల్ రూరల్, నవంబరు 3 (ప్రభాతవార్త):** పదేళ్ల బాలుడిని హత్య చేసిన నిందితుడికి కఠిన శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి జిల్లా ఎస్పీ ఎన్.కోటిరెడ్డి, పరిగి డీఎస్పీ కరుణాసాగర్‌రెడ్డి, సిఐ బి.శంకర్‌కు సూచించారు. అక్టోబరు 29న కొడంగల్ పట్టణంలో హత్యకు గురైన బాలుడు రజాఖాన్ కుటుం బాన్ని గురువారం ఎమ్మెల్యే పరామర్శించారు. బాలుడిని అతికిరాతకంగా హత్య చేసిన సంఘటనలో అన్నీ కోణాల్లో దర్యాప్తు చేపట్టి బాధిత కుటుం బానికి న్యాయం చేయాలన్నారు. ఫాస్ట్ ట్రాక్ కోర్టులో నిందితుడిని ప్రవే శపెట్టి త్వరలో కఠిన శిక్ష పడేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చా రు. ఇక ముందు ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా పోలీసు లు పటిష్ట చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. బాధిత కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా టీఆర్ఎస్ నేతలు మధుసూదన్‌యాదవ్, ఎండీ.సలీం, ఎస్ఎం.గౌసన్, సయ్యద్ అంజద్, టి.సాయిలు, ఫయిమోద్దీన్ తదితరులు ఉన్నారు.

## మున్సిపల్ వార్డు ఆఫీసర్ల నియామకం

**శంషాబాద్ నవంబర్ 3, ప్రభాతవార్త :** శంషాబాద్ మున్సిపల్ పరిధిలో అభివృద్ధి కార్యక్రమాలను సమీక్షిస్తూ ప్రజలకు అధికారులు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు మున్సిపల్ చైర్‌పర్సన్ కొలను సుష్మమహేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్, కమిషనర్ సాబేర్ అలీ తెలిపారు. వార్డుల పరిధిలో జరిగే అభివృద్ధి ,సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు అందజేయడం కోసం వార్డు ఆఫీసర్లను నియమించడం జరుగుతుందని ఇందులో భాగంగా గురువారం రెండు, మూడు 16వ. వార్డులో స్థానిక కౌన్సిలర్లతో సమావేశం ఏర్పాటు చేసి వార్డు అధికారులను నియమించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు సునీత దయానంద్, బద్రు నాయక్, లక్ష్మీ శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ ఏఈ నరేష్, శానిటేషన్ ఇన్స్‌పెక్టర్ పాల్గొన్నారు.

### అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన వారిని శిక్షించాలి

**మేడ్చల్, నవంబర్ 3. ప్రభాతవార్త :** అంబేద్కర్ విగ్రహన్ని విధ్వంసం చేసినవారిని కఠినంగా శిక్షించాలని ఎమ్మార్పీఎస్ యువసేన మండల ప్రధాన కార్యదర్శి కుండ భానుచందర్ అన్నాడు. జోగులంబ గద్వాల్ జిల్లా ధారూర్ మండలం రేవులపల్లి గ్రామంలో ఇటీవల అంబేద్కర్ విగ్రహన్ని దుండగులు ద్వంసం చేశారని వారిపై ప్రభుత్వం కఠిన చర్యలు చేపట్టకపోతే ఇలాంటి సంఘట నలు పునరావృత్తం అవుతాయని ఆయన అన్నాడు. ఇటీవల ఇలాంటి సంఘటనలు జరుగుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని వాపోయాడు.

### బాధిత కుటుంబాలను ఆదుకుంటాం : ఎమ్మెల్సీ

**పెద్దేముల్, నవంబరు 3, ప్రభాతవార్త:** కెరెళ్ళి – బాచారం మలుపు వద్ద జరిగిన రొడ్డు ప్రమాదంలో మృతిచెందిన బాధిత కుటుంబాలను ప్రభుత్వం తరపున అన్ని విధాలుగా ఆదుకుంటామని ఎంఎల్సి పట్నం మహేందర్‌రెడ్డి అన్నారు. గురువారం పెద్దేము ల్ మండలంలోని మదనంతాపూర్, రెగొండి గ్రామాలలో బాధిత కుటుం బాలను ఆయన పరామర్శించి ఓదార్చారు. ఈ సందర్భంగా మహేం దర్‌రెడ్డి మాట్లాడుతూ బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఆయన వెంట పరామర్శించిన వారిలో పెద్దేముల్ ఎఫ్ఎస్సి ఎస్ చైర్మెన్ ద్యావరి విష్ణువర్ధన్‌రెడ్డి, రెగొండి సర్పంచ్ హైదర్, మండల టిఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షుడు డివై నర్సిములు, మాజీ సర్పంచ్ అంజి లయ్య, మంబాపూర్ టిఆర్ఎస్ గ్రామకమిటి యూత్ అధ్యక్షుడు హర్షవర్ధ న్‌రెడ్డి ఉన్నారు.

### పేద ప్రజలకు సిఎం రిలీఫ్ గొప్ప వరం

**మేడ్చల్, నవంబర్ 3. ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి సహయనిధి పేద ప్రజలకు గొప్పవరమని కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డి అన్నాడు. మేడ్చల్ మండలంలోని గౌడవెల్లి గ్రామానికి చెందిన లిం గంకు రూ 30 వేలు, సీహచ్ నర్సింహులుకు రూ 22 వేల సీఎం సహ యనిధి చెక్కులను మంత్రి తన క్యాంపు కార్యాలయంలో అందజేశాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో పేదలకు నాణ్యమైన వైద్యం అందించేందుకు గాను సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా వైద్య ఖర్చులు అందు తున్నాయని తెలిపారు. తెలంగాణలో పేదలను ఆదుకునేందుకు సీఎం కేసీఆ ర్ అందజేస్తున్న పథకాలు ఆదర్శంగా నిలిచాయని అన్నారు. పథకాలను లబ్ధి దారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దయానంద్ యాదవ్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ దర్గ దాయకర్‌రెడ్డి పాల్గొన్నారు.

### కార్పొరేట్‌కు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు ఎదగాలి

**షాబాద్, నవంబర్ 3, ప్రభాతవార్త :** ప్రభుత్వ పాఠశాలలు, ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ఎదిగినప్పుడే, గ్రామీణ ప్రాంత విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించగలరని సాఫ్ట్‌వేర్ ఉద్యోగిని సం ధ్యనాగరాజు తెలిపారు. గురువారం షాబాద్ మండల పరిధిలోని హైతాబాద్ ప్రాథమిక పాఠశాలలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగుల ఆధ్వర్యంలో విద్యార్థులకు మం డల విద్యాధికారి శంకర్‌రాథోడ్‌తో కలిసి ఉచితంగా పుస్తకాలు నోట్‌పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు, ప్లేట్లు, గ్లాసులు, పలకలు పంపిణీ చేశారు. ఈసంద ర్భంగా వారు మాట్లాడుతూ.... ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అనుగు ణంగా మౌలిక వసతులు ఉన్నప్పుడే వారు విద్యలో రాణించగలరన్నారు. గ్రా మీణ ప్రాంతంలోని విద్యాలయాల్లో విద్యార్థులకు అనుగుణంగా మౌలిక వస తుల ఏర్పాటుకు ప్రతి ఒక్కరు తమవంతు కషి చేయాలన్నారు. అలాగే విద్యా ర్థులు శ్రద్దగా చదువుకుని వృద్దిలోకి రావాలన్నారు. ఈకార్యక్రమంలో పాఠశా ల ప్రధానోపాధ్యయురాలు విజయలక్ష్మి, గ్రామస్థులు తదితరులు ఉన్నారు.

### రూ.30లక్షలతో పోతుగల్ అభివృద్ధి చేస్తాం

**షాబాద్, నవంబర్ 3, ప్రభాతవార్త :** వెనుకబడిన పంచాయతీ అభివృద్ధికి రూ.30లక్షల నిధులు సమకూరుస్తామని జడ్పీటీసీ పట్నం అవినాష్‌రెడ్డి తెలిపారు. గురువారం పోతు గల్ గ్రామంలో ఆయన పర్యటించి గ్రామంలోని సమస్యలను తెలుసుకు న్నారు. పోతుగల్ తాండావాసులతో వారి సమస్యలను అడిగి తెలుసుకున్నా రు. అనంతరం అవినాష్‌రెడ్డి మాట్లాడుతూ... పోతుగల్ పంచాయతీకి ఇప్ప టికే సుమారు రూ.10లక్షల నిధులు కేటాయించామని తెలిపారు.

# ఆయిల్‌ఫామ్ సాగుతో అధిక లాభాలు : ఎడిఎ



ఆయిల్‌ఫామ్ పంట సాగుపై అవగాహన కల్పిస్తున్న ఎడిఎ అనిల్‌కుమార్

**జగదేవ్‌పూర్, నవంబర్ 3 (ప్రభాతవార్త):** ఆయిల్‌ఫామ్ పంట సాగుద్వారా అధిక లాభాలు రైతులు పొందవచ్చని ములుగు డివిజన్ ఎడిఎ అనిల్‌కుమార్ అన్నారు. జగదేవ్‌పూర్ మండలం తీగుల్ గ్రామ రైతువేదికలో గురువారం వ్యవసాయాధికారి వసంతరావు ఆధ్వర్యంలో ఆయిల్ ఫామ్ పంటల సాగుపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అనిల్‌కుమార్ మాట్లాడుతూ ఆయిల్‌ఫామ్ పంట సాగుపై ఎలాంటి అపోహలు పెట్టుకోవద్దన్నారు. రైతులకు ఆయిల్‌ఫామ్ పంట సాగుకు అవసరమగు మొక్కలు, డ్రిప్‌ను రాయితీపై ప్రభుత్వం అందిస్తుందని చెప్పారు. అదేవిధంగా తోట నిర్వహణ ఖర్చులకై ఎకరాకు రూ.4200 నాలుగు సంవత్సరాలపాటు అందిస్తూ రైతులకు అండగా నిలుస్తుందన్నారు. మార్కెట్‌లో ఎలాంటి దళారుల వ్యవస్థ ఉండదని, మొక్కలు నాటిన తర్వాత మూడు సంవత్సరాలు అంతర పంటలు సాగు చేసుకోవచ్చని, నాలుగో సంవత్సరం నుండి రైతులకు ఆయిల్‌ఫామ్ పంట పది టన్నుల దిగుబడి వస్తుందని, దాదాపు ఎకరాకు రూ. 80 వేల నుండి రూ.లక్ష వరకు ఆదాయం పొందవచ్చన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకొని ఆయిల్‌ఫామ్ పంట సాగుకు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కప్పర భానుప్రకాశ్‌రావు, రైతు సమన్వయ సమితి మండల కో–ఆర్డినేటర్ బట్టు సుధాకర్‌రెడ్డి, మండల వ్యవసాయ విస్తరణాధికారులు శరణ్య, మమత, కృష్ణమూర్తి, కిరణ్, కలీల్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన

**బెజ్జంకి, నవంబర్ 3, ప్రభాతవార్త :** కేంద్ర ప్రభుత్వం అమలు పరుస్తున్న పథకాలపై గురువారం బిజెపి నాయకులు ఇంటింటా తిరుగుతూ ప్రజలకు అవగాహన కల్పించారు. మండలంలోని దాచారం గ్రామంలో బీజెపి దళిత మోర్చ రాష్ట్ర అధికారప్రతినిధి, ఉమ్మడి జిల్లా కన్వీనర్ జాడి బాల్‌రెడ్డి ఆధ్వర్యంలో ఇంటిట తిరుగుతూ కేంద్రప్రభుత్వం అందిస్తున్న పథకాలను వివరిస్తూ అవగాహన కల్పించారు. అదేవిధంగా టీఆర్ఎస్ పార్టీ నోటి మాటలకే పరిమితమయ్యానని, హమీలు అమలులో రాష్ట్ర ప్రభుత్వం విఫలం అయిందని, రానున్న రోజుల్లో తగిన గుణపాఠం చెబుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ మోర్చ అధ్యక్షులు, దాచారం ఎంపిటీసి కొలిపాక రాజు, దళిత మోర్చ జిల్లా ఉపాధ్యక్షులు దీటి రాజు, బూతు అధ్యక్షులు అట్ల లక్ష్మణ్, దయ్యాల మహిపాల్ పాల్గొన్నారు.

## వైఎస్ఆర్‌టిపిలో చేరిన మల్లిఖార్జునరెడ్డి

**హుస్నాబాద్, నవంబరు 3, ప్రభాతవార్త :** హుస్నాబాద్ శివసేన పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ అయిలేని మల్లిఖార్జునరెడ్డి వైఎస్ఆర్ తెలంగాణ పార్టీలో చేరారు. గురువారం హైదరాబాద్‌లో వైఎస్ఆర్ టిపి అధ్యక్షురాలు షర్మిల సమక్షంలో పార్టీలో చేరినట్లు మల్లిఖార్జునరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హుస్నాబాద్ నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు.

## కార్మికులకు నూనె, సబ్బులు, యూనిఫాంలు అందజేశాలి

**బెజ్జంకి, నవంబర్ 3, ప్రభాతవార్త :** మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో పని చేస్తున్న ప్రతి నెల నూనె, సబ్బులు, ప్రతి సంవత్సరానికి ఒకసారి యూనిఫాం, షూ ఇతరత్రా అందజేయలని గురువారం ఎంపిఒ విష్ణు వర్ధన్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతి కార్మికుల సంఘం మండల అధ్యక్షులు కొంకటి అశోక్, గౌరవ అధ్యక్షులు భోనగిరి లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతున్న వ్యక్తికి పరమార్శ

బెజ్జంకి నవంబర్ 3, ప్రభాతవార్త : బెజ్జంకి మండల కేంద్రానికి చెందిన జంగిటి శంకర్ అనే యువకుడు ఇటివల రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలపాలై హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వ్యక్తిని రాష్ట్ర అహర భద్రత సభ్యులు వోరుగంటి ఆనంద్ గురువారం పరామర్శించి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకొని, శంకర్‌కు మెరుగైన చికిత్స అందించాలని వైద్యులకు సూచించారు.

## మహిళా రక్షణ చట్టాలపై విద్యార్థులకు అవగాహన



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

**హుస్నాబాద్, నవంబరు 3, ప్రభాతవార్త:** ఈవ్‌టీజింగ్, ఉమెన్ ట్రాఫికింగ్, బాల్యవివాహాలు, మహిళల రక్షణకు సంబంధించిన చట్టాలపై దాంతో పాటు ర్యాగింగ్, గుడ్‌టచ్, బ్యాడ్‌టచ్, షీటీంల ప్రాముఖ్యతను తెలియచేసేందుకు గురువారం హుస్నాబాద్ మండలంలోని జిల్లలగడ్డ కేజీ టూ పీజీ స్కూల్, కాలేజ్‌లోని విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎస్ఐ మల్లేషం ఆధ్వర్యంలోని బృందం పాఠశాలను సందర్శించి ఈవ్‌టీజింగ్, ఉమెన్‌ట్రాఫికింగ్, బాల్యవివాహాలు, మహిళల రక్షణతో పాటు ఫోక్సో చట్టం, సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఆపద సమయంలో 100, 8333998699, 7901640473 నంబర్లకు దయల్‌చేయలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో షీటీం బృందం సభ్యులు రజిత, దుద్యానాయక్, కరుణాకర్, మహేష్, ప్రిన్సిపాల్ విజయ్‌రామ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కులం పేరుతో దూషించినవారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

**గజ్వేల్, నవంబర్ 3 (ప్రభాతవార్త):** విలేకరిపై కులం పేరుతో దూషించినందుకు ఫార్మా కంపెనీ యజమానిపై ఎస్సీ, ఎస్టీ, అట్రాసిటీ కేసు నమోదు చేయాలని దళిత వర్కింగ్ జర్నలిస్టు వెల్ఫేర్ సొసైటీ జిల్లా అధ్యక్షుడు జంగం రాజలింగం డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగదేవ్‌పూర్ మండలంలోని ఓ పత్రికా విలేకరిపై కులం పేరుతో దూషించి అనుచిత వ్యాఖ్యలు చేసిన ఫార్మా కంపెనీ యజమాని లక్కిరెడ్డి తిరుపతిరెడ్డిపై ఎస్సీ, ఎస్టీ, అట్రాసిటీ కేసు నమోదుచేసి రిమాండ్‌కు పంపాలన్నారు. అతనిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని గజ్వేల్ ఎసిపి రమేష్‌కు వినతిపత్రం అందించారు. రాష్ట్రంలో పత్రికా విలేకరులపై దాడులు జరుగుతున్నాయని, ఇలాంటి ఘటనలు పునరావృతం కావద్దన్నారు. మస్కూరి జహంగీర్‌పై తన కంపెనీలో పనిచేస్తున్న కార్మికులతో గ్రామపంచాయతీ వద్దకు పిలిపించుకొని దాడిచేసే ప్రయత్నం చేశారన్నారు. కులం పేరుతో దూషించడమే కాకుండా పత్రికల్లో రాయని విధంగా భూతులు తిడుతూ నీ అంతు చూస్తానని బెదిరించడం ఎంత వరకు సమంజసమన్నారు. జహంగీర్‌పై చేసిన దాడిని దళిత వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ సొసైటీ ఖండిస్తుందన్నారు. తక్షణమే కంపెనీ యజమాని తిరుపతిరెడ్డిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దళిత వర్కింగ్ వెల్ఫేర్ సొసైటీ జిల్లా ఉపాధ్యక్షుడు పిన్నింటి ప్రభుదాస్, గజ్వేల్ డివిజన్ అధ్యక్షుడు తుమ్మ కృష్ణ, ప్రధాన కార్యదర్శి గందమల్ల శివదాస్, కోశాధికారి స్వామి, బిక్షపతి, కర్ణాకర్, జహంగీర్, కృష్ణమూర్తి, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## హోమియోపతి వైద్యంతో సంపూర్ణ ఆరోగ్యం

**ములుగు, నవంబర్ 3 (ప్రభాతవార్త):** హోమియోపతి వైద్యం పొందిన ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉంటారని, వైద్యుడు ఉమేష్ తెలిపారు. ములుగు మండలం బహిలంపూర్ గ్రామంలో గురువారం హంస హోమియోపతి వైద్య కళాశాల ఆసుపత్రి పరిశోధన విద్యార్థులు వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. కళాశాలలో ఫైనల్ ఇయర్ చదువుతున్న విద్యార్థులు గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్ళి ప్రజల ఆరోగ్య, శారీరక, మానసిక సమస్యలను అడిగి తెలుసుకొని, పరిసరాల శుభ్రత, ఆరోగ్య పరిరక్షణ పట్ల అవగాహన కల్పించారు. 80 మందికి పైగా వైద్య పరీక్షలు చేసి ఉచితంగా హోమియోపతి మందులను పంపిణీచేసి తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియజేశారు. గత నెల రోజులుగా వివిధ అంశాలపై జిల్లాలో ఉన్న అన్ని గ్రామాల్లో ఆరోగ్య శిబిరాలు ఏర్పాటుచేసి మందులను పంపిణీ చేయడం జరిగింది. కాగా కంటి సమస్యల నివారణ కోసం త్వరలో వైద్య శిబిరం నిర్వహిస్తామని వైద్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ పద్మజ, హెల్త్ క్యాంపు మెడికల్ ఆఫీసర్స్ డాక్టర్ ఫిరాసత్, డాక్టర్ మునీవార్, డాక్టర్ శ్రీనివాసబాబు, ఎన్ఎస్ఎస్ యూనిట్ విభాగం అధ్యాపకులు డాక్టర్ మస్తాన్‌వలీ, డాక్టర్ నిషాఅరవింద్, మెడికల్ సోషల్ కేస్ స్టడీలో విద్యార్థులతో పాటు తదితరులు పాల్గొన్నారు.



బహిలంపూర్ గ్రామంలో హోమియోపతి వైద్య శిబిరం నిర్వహిస్తున్న దృశ్యం

## భూ వివాదంలో కొడుకు మృతి

**అక్కన్నపేట, నవంబరు 3, ప్రభాతవార్త :** తండ్రి కొడుకుల భూ పంచాయితీ కొడుకు ప్రాణం తీసింది. అక్కన్నపేట ఎస్ఐ తాండ్ర వివేక్ కథనం ప్రకారం... మండలంలోని గొల్లకుంట గ్రామానికి చెందిన ఇట్టబోయిన రాజు తండ్రి కనుకయ్యకు కొద్ది రోజులుగా భూపంచాయితీ నడుస్తుంది. సమస్య పరిష్కారం కాకముందే రాజు వర్షాకాలం వరిసాగు చేశాడు. సాగుచేసిన పంట చేతికి రావడంతో ఇటీవల మిషన్‌తో పంట కోసుకుందామని రాజు పొలం వద్దకు వెళ్లాడు. దీంతో తండ్రి కనుకయ్య భూ సమస్య పరిష్కారం అయ్యేవరకు పంట కోయవద్దని అడ్డుపడడంతో మనస్తాపానికి గురైన రాజు పుగుగుల మందు తాగి ఆత్మహత్యా యత్నం చేశాడు. ఇది గమనించిన స్థానికులు చికిత్స నిమిత్తం సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ రాజు గురువారం మృతి చెందారన్నారు. రాజు భార్య రాధిక ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తాండ్ర వివేక్ తెలిపారు.



జోడో యాత్రకు వెళుతున్న ర్యాలీని జండా ఊపి ప్రారంభిస్తున్న కాంగ్రెస్ నాయకులు మహిపాల్‌రెడ్డి

## జోడో యాత్రకు తరలిన కాంగ్రెస్ శ్రేణులు

**చౌటకూరు, నవంబరు 3, ప్రభాతవార్త:** రాహుల్ గాంధీ నిర్వహిస్తున్న భారత్ జోడో యాత్రలో పాల్గొనేందుకు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివెళ్లారు. యువత బైక్ ర్యాలీలో యాత్రలో పాల్గొనేందుకు తరిలారు. మండలం నుంచి తరలిన బైక్ ర్యాలినీ మండలంలోని శ్రీ కాశి అన్నపూర్ణ విశ్వేశ్వర ఆలయం వద్ద మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మహిపాల్‌రెడ్డి జండా ఊపి ప్రారంభించారు. మండలంలోని ప్రతి గ్రామం నుంచి పార్టీ శ్రేణులు యాత్రలో పాల్గొనేలా ముందస్తుగానే ప్రాణాళిక సిద్దం చేయడంతో ఆయా గ్రామాల నుంచి పార్టీ శ్రేణులు తరలివచ్చారు. కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వర్కల్ రమేష్, స్థానిక సర్పంచ్ వీరమణి మొగులయ్య, గారెల బాలయ్య, రామాగౌడ్, శ్రీనివాస్ ముదిరాజ్, రాజు, కొండాల వీరేశం, జైపాల్‌రెడ్డి, పెంటయ్య పాల్గొన్నారు.

## విద్యార్థులకు విజిలెన్స్‌పై అవేర్‌నెస్



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఎపిజివిబి అధికారులు

**మనూర్, నవంబరు 3, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన మనూర్‌లోని ఉన్నత పాఠశాల విద్యార్థులకు సెంట్రల్ విజిలెన్స్ అవే ర్‌నెస్‌పై గురువారం ఎపిజివిబి ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమాన్ని ఉద్దేశించి బ్యాంక్ మేనేజర్ మాట్లాడుతూ చిన్ననాటి నుంచే నీతి, నిజాయితీలను అలవర్చుకునేలా పోషకులు కథలను చెబుతూ ఉండాలన్నారు. అధికారులు తమ విధి నిర్వాహణను అంకిత భావంతో నిర్వహించకపోవడం అవినీతికి పాల్పడట్టేనన్నారు. ఉక్కు మనిషి సర్ధార్ వల్లభాయ్ పటేల్ జన్మదిన ఉత్స వాలను పురస్కరించుకుని కేంద్ర ప్రభుత్వం చేసిన ఆదేశాల మేరకు విద్యార్థులకు మోటివేట్ చేస్తున్నామన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోరిక మేరకు సిఎస్ఆర్ నిధులను పాఠశాలకు కేటాయించి అవసరమైన సేవలను నెరవేర్చుతామన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగారం శ్రీనివాస్, ఉపాధ్యాయులు యాదగిరి, చంద్రకాంత్, లక్ష్మణ్, మల్లికార్జున్, దన్‌సింగ్, రాజు, చంద్రశేఖర్, కిష్టయ్య, భీమ్‌రావు, సంగ్రామ్, రామకృష్ణారెడ్డి, విజయకుమార్ పాటిల్, విద్యార్థులు పాల్గొన్నారు.

## తహసీల్దార్‌ను సన్మానించిన నాయకులు



తహసీల్దార్‌ను సన్మానిస్తున్న నాయకుల దృశ్యం

**మనూర్, నవంబరు 3, ప్రభాతవార్త:** మండలానికి బదిలీపై వచ్చిన తహసీల్దార్ తారసింగ్‌ను మండల నాయకులు ఘనంగా స్వాగతం పలికి సన్మానించారు. కార్యక్రమంలో ఎస్ఐ లక్ష్మణ్, జడ్పీటిసి తనయుడు నాగేందర్, సర్పంచ్ వ శివాజీరావు, మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు విఠల్‌రావు పాటిల్, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు నాగప్ప మాలిపాటిల్, ఎంపిటిసి సభ్యులు రాజశేఖర్‌రెడ్డి, టిఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షులు శివశంకర్, మార్కెట్ కమిటి డైరెక్టర్ ముజీబ్ పటేల్, టిఆర్ఎస్ నాయకులు సుధాకర్, నర్సింలు, సంజీవ్, రాజ్‌కుమార్, మోషిన్, మున్నన్, మల్లేశ్, విఠల్, విశ్వనాథ్ పాల్గొన్నారు.

## డిసెంబరులో హరతి సాంకేతిక జాతీయ సదస్సు

### నవంబరు 20లోగా పేర్ల నమోదు చేసుకోవాలి

**పటాన్‌చెరువు, నవంబరు 3, ప్రభాతవార్త:** డిసెంబరు 8, 9వ తేదీలలో గీతం స్కూల్ ఆఫ్ సైన్స్‌లోని పర్యావరణ విభాగం ఆధ్వర్యంలో గ్రీన్ టెక్నాలజీస్ ఫర్ సస్టెయినబుల్ ఫ్యూచర్ అనే అంశంపై రెండు రోజులు పాటు జాతీయ సదస్సును నిర్వహించనున్నట్లు సదస్సు నిర్వాహకురాలు డాక్టర్ ఎం కిరణ్మయి గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వ్యర్థ నిర్వహణ, పునర్వినియోగం, నీటి నుంచి శక్తిని ఉత్పత్తి చేయడం, నీటిఉ శుద్ధీకరణ, విద్యుత్ వాహనాలు, పర్యావరణ నివారణ, పురుత్పాదక ఇంధన వనరులు, పర్యావరణ వ్యవస్థ సేవలు మొదలైన వాటిపై పరిశోధక వ్యాసాలను ప్రచురించవచ్చన్నారు. సదస్సలో పాల్గొనాలనే ఆసక్తి ఉన్న వారు ఈ నెల 20వ తారీఖు లోపు తమ పేర్లను నమోదు చేసుకోవాల్సి ఉంటుందన్నారు. ఆసక్తి గల వారు పూర్తి వివరాల కొరకు 9966026489లో సంప్రదించాలని డాక్టర్ కిరణ్మయి సూచించారు.

## సంగమేశ్వరుడి ఆదాయం రూ.19 లక్షలు



కేతలి ఆలయంలో హుండీని లెక్కిస్తున్న దృశ్యం

**ఝరాసంగం, నవంబరు 3, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన ఝరాసంగంలో పార్వతీ దేవితో కొలువుండి నిత్య పూజలందుకుంటూ భక్తుల కొంగుబంగారంగా విరాజిల్లుతున్న శ్రీ కేతకి సంగమేశ్వరుడి ఆలయంలో గురువారం భక్తులు సమర్పించిన హుండీని లెక్కించారు. ఆలయ ఇఓ పర్యవేక్షణలో ఇసి కెమెరాల నిఘాలో భక్తులు సమర్పించుకున్న మొత్తాని లెక్కించారు. గత 70 రోజులుగా ఆలయానికి చేరుకున్న భక్తులు హుండీలో వేసిన నగదును లెక్కించగా 19లక్షల 22వేల 410 రూపాయలు లెక్కించినట్లు ఆలయ ఇఓ వివరించారు.

### పీపుల్స్ ఆర్గనైజేషన్ ఆఫ్ హాన్సెన్స్ డీసీజ్‌పై అంతర్జాతీయ సదస్సు

పీపుల్స్ ఆర్గనైజేషన్స్ ఆఫ్ హాన్సెన్స్ డీసీజ్ రెండవ అంతర్జాతీయ సదస్సు హైదరాబాద్‌లో నవంబర్ 6నుంచి 8వ తేదీ వరకూ జరుగనుంది. సాసాకావా లెప్రసీ (హీన్సెన్స్ డిసీజ్) నిర్వ హిస్తోన్న ఈ సదస్సును తమ డోంట్‌ఫర్‌గేట్ లెప్రసీ కార్య క్రమంలో భాగంగా నిర్వహిస్తోంది. ఈ సదస్సును 21వ అంత ర్జాతీయ లెప్రసీ కాంగ్రెస్‌కు ముందుగా నిర్వహించబోతున్నారు. ఈ సదస్సు ద్వారా లెప్రసీ రంగంలో కీలకమైన వాటాదారులను ఒకే దరికి తీసుకురానుంది. దాదాపు 20 దేశాల నుంచి 100 మందికి పైగా డెలిగేట్లు అంతర్జాతీయ సదస్సులో పాల్గొననున్నారు. దీనిలో 20పైగా పీపుల్స్ ఆర్గనైజేషన్స్, తొమ్మిది సపోర్టింగ్ ఆర్గనైజేషన్స్ యుఎన్ స్పెషల్ రాపోర్టియర్ ఆన్ లెప్రసీ తోపాటు ప్రత్యేక అతిధులుగా మిస్ వరల్డ్ బ్రెజిల్ మరియు మిస్ సుప్రా ఇంటర్నేషనల్ ఇండియా పాల్గొననున్నారు వీరితో పాటు ప్రపంచ ఆరోగ్య సంస్థ గుడ్‌విల్ అంబాసిడర్ ఫర్‌లెప్రసీ ఎలిమినేష న్ యోహీ సాసాకావాసైతం పాల్గొననున్నారు.

### ఎస్‌బిఐ ఆర్‌సెటి శిక్షణ కేంద్రం ఆవరణలో

# జాతీయ సమగ్ర అవగాహన కార్యక్రమం



జాతీయ సమగ్ర అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

**సంగారెడ్డి బ్యూరో, నవంబర్ 3, ప్రభాతవార్త:** రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి సౌజన్యంతో సంగారెడ్డి పంజాబ్ నేషనల్ బ్యాంక్ బ్రాంచి, గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో గురువారం నాడు సంగారెడ్డిలోని ఎస్‌బిఐ ఆర్‌సెటి శిక్షణ కేంద్రం ఆవరణలో జాతీయ సమగ్ర అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజలకు ఆయా బ్యాంక్‌లలో వివిధ స్కీమ్స్ ద్వారా అందిస్తున్న రుణ సదుపాయాల గురించి వివరించారు. ముఖ్యంగా సైబర్ నేరాల గురించి అవగాహన కల్పిస్తూ అకౌంట్‌బుక్స్, ఏటీఎం పిన్ నెంబర్ లను అప్రమత్తంగా ఉంచుకోవాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ తొందర పడి ఎవరికి ఆ వివరాలను ఇవ్వరాదని తెలిపారు. సైబర్ మోసాలకు గురైనప్పుడు ప్రజలు టోల్ ఫ్రీ నెంబర్ 1930 కు, రిజర్వ్ బ్యాంక్ అబుడ్స్‌మెన్ టోల్ ఫ్రీ నెంబర్ 1448 లకు ఫోన్ చేయాలని సూచించారు. ఎంవి రూరల్ ఫోక్ ఆర్ట్ ఆర్గనేజేషన్ కళాజాత వారు మ్యాజిక్ షో ద్వారా, మాటల ద్వారా, పాటల ద్వారా గ్రామ ప్రజలకు అర్థమయ్యే రీతిలో బ్యాంకులు అందిస్తున్న సేవలు, సైబర్ మోసాలు ఏ విధంగా జరుగుతున్నాయి. సైబర్ మోసాలకు గురికాకుండా ఏలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి అన్న విషయాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎల్‌డిఎం గోపాల్‌రెడ్డి, ఎస్‌బి ఆర్‌సిటి డైరెక్టర్ వంగా రాజేంద్ర ప్రసాద్, పంజాబ్ నేషనల్ బ్యాంక్ మేనేజర్ కామేశ్వరి, గ్రామ ప్రజలు, ఎం.వి రూరల్ ఫోక్ ఆర్ట్ ఆర్గనేజేషన్ కళాజాత బృందం సభ్యులు విజయ్ (మేజిషియన్), మహేష్ (డప్పు), చిరంజీవి (సింగర్), ప్రశాంత్ కుమార్ (డాన్సర్) తదితరులు పాల్గొన్నారు.



రైతు ప్రభును సన్మానిస్తున్న వ్యవసాయ అధికారుల దృశ్యం

## రైతు ప్రభును సన్మానించిన అధికారులు

**న్యాల్‌కల్, నవంబరు 3, ప్రభాతవార్త:** వ్యవసాయ యాజమాన్య పద్ధతులు పాటిస్తూ పంటల్లో దిగుబడిని అందుకుంటూ తోటి రైతులకు ఆదర్శంగా ఉన్న రైతు బిజిలిపురం ప్రభును వ్యవసాయ అధికారులు ఘనంగా సన్మానించారు. మండలంలోని ఆయా గ్రామాల్లో తొలి మారు అధిక సాంద్రత పద్దతిలో పత్తి సాగుకు వ్యవసాయ అధికారులు శ్రీకారం చుట్టిన విషయం పాఠకులకు విధితమే. మండల కేంద్రమైన న్యాల్‌కల్‌లో రైతు ప్రభు వ్యవసాయ అధికారులు సూచించిన పద్దతితో పత్తిని సాగు చేశాడు. గురువారం రైతు ప్రభు సాగిన పంటను నూజివీడు, వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో క్షేత్ర సందర్శన, అధికసాంద్రత పద్దతిలో పత్తి సాగుపై అవగాహన, అధిగ దిగుబడికి పాటించాల్సిన యాజమాన్య పద్దతులపై రైతులతో ముఖాముఖి నిర్వహించారు. పంటల సాగులో రైతులు లేవనెత్తిన పలు సమస్యలకు అధికారులు నివృతి పర్చారు. అధిక సాంద్రత పద్దతిలో పత్తిని సాగు చేసుకుంటే ఎకరాకు 3 క్వింటాల పంట దిగుబడి అధనంగా వస్తుందన్నారు. కార్యక్రమంలో నూజివీడు కంపెనీ అధికారులు వీరేందర్, సంజయ్, అనిరుధ్‌రెడ్డి, మండల వ్యవసాయ అధికారిణి ఎన్ లావణ్య, ఏఈఓలు సాయిలు, షరీఫ్, ఈనా, అధిక సాంద్రత పద్దతిలో పత్తిని సాగు చేస్తున్న మండలంలోని హద్నూర్ గ్రామ రైతులు శంభునోళ్ల గుండారెడ్డి, నర్సింహారెడ్డి, రుక్మాపూర్ రైతులు బసన్న, ధన్‌రాజ్, హీరాలాల్ నర్సింగ్, శ్రీనివాస్‌రెడ్డి, శివస్వామి, మజీద్ తదితరులు పాల్గొన్నారు.

## నూజువీడు ఆర్మిత పత్తి రకంతో అధిక లాభాలు

### ఏరువాక కేంద్రం సమన్వయకర్త రాహుల్ విశ్వకర్మ

**జోగిపేట, నవంబర్ 03,ప్రభాతవార్త:** నూజువీడు వారి ఆర్మిత ఎన్సీఎస్ 2778 రకం పత్తి పంటను సాగు చేయటం ద్వారా రైతులు అధికా లాభాలు పొందవచ్చని ఏరువాక కేంద్రం సమన్వయకర్త రాహుల్ విశ్వకర్మ పేర్కొన్నారు. గురువారంనాడు మండల పరిధిలోని చింతకుంటలో సాగు చేస్తున్న ఈ రకం పత్తి పంటను వ్యయవసాయశాఖ అధికారులతో కలిసి పరిశీలించిన అనంతరం రైతువేదికలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ రకం పత్తి గులాబీ పురుగుతో పాటు అనేక చీడపీడలను సమర్థవంతంగా తట్టుకుంటుందని తెలిపారు. పత్తి దిగుబడి కూడా ఒకేసారి వస్తుందన్నారు. అంతేకాకండా మిగతా పత్తిలా కాకుండా ఇది కేవలం 140 రోజుల్లో దిగుబడి వస్తుందని, తద్వారా రైతులు రెండో పంటను కూడా వేసుకోవచ్చని తెలిపారు. ఈ రకం పంటను వేసుకునే రైతులకు నూజువీడు కంపెనీవారు ఎకరాకు నాలుగువేలు ప్రోత్సహకాన్ని కూడా అందచేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సరిత, ఏడిఏ అరుణ, ఏవో విజయరత్న, ఏఇఓ అనిత, నూజువీడు ప్రతినిధులు జయకుమార్, శివలు పాల్గొన్నారు.

## చివరి గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది



వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ మహిపాల్‌రెడ్డి

**సిర్గాపూర్, నవంబర్ 3 ప్రభాతవార్త:** వరి కొనుగోలు కేం ద్రాల్లో దళారులను నమ్మి రైతులు మోసపోవద్దని సిర్గా పూర్ ఎంపీపీ మహిపాల్‌రెడ్డి, జడ్పీటీసీ రాఘవరెడ్డిలు అన్నారు. గురువారం సిర్గాపూర్ మండల పరిధిలోని పో చాపూర్ గ్రామంలో ఎమ్మెల్యే ఎం.భూపాల్‌రెడ్డి ఆదేశాల మేరకు వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లా డుతూ తెరాస ప్రభుత్వం రైతుల కొరకు ఆయా మండల కేంద్రాల్లో వరి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి వరి ధాన్యం కొనుగోలు చేస్తుందన్నారు. జిల్లాలో 247 కేంద్రా లు ఏర్పాటు చేయాలని అధికారులు ప్రణాళికలు సి ద్ధం చేశారు. వర్షకాలంలో ఎక్కువ వర్షాలు కురియడంతో రైతులు ఎక్కువగా వరి పంటలను వేశారని ఆయన అన్నా రు. రైతులు పండించిన చివరి గింజ వరకు ప్రభుత్వం వద్దను కొనుగోలు చేస్తుందన్నారు. రైతులు భయాందోళ నకు గురికావద్దని వారు భరోసా ఇచ్చారు. రైతు సమన్వ య సమితిఅధ్యక్షులు కృష్ణమూర్తి,పోచాపూర్ ఎంపీటీసీ రాములు, పోచాపూర్ మాజీ ఎంపీటీసీ కృష్ణగౌడ్, రైతుల తు వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

### చౌటకూరులో ..



చౌటకూరులో వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

**చౌటకూరు, నవంబరు 3, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన చౌటకూరులో డిసిఎంఎస్ వరి కొనుగోలు కేంద్రాన్ని తహసీల్దార్ కిష్టయ్య, సర్పంచ్ వీరమణి మొగులయ్యలు ప్రారంభించారు. ఏ గ్రేడ్ వరి ధాన్యం క్వింటాళుకు 2060, కామన్ గ్రేడ్ ధాన్యం 2040 రూపాయలకు కొనుగోలు చేస్తారని కొనుగోలు కేంద్రం ఇంచార్జి వంశీ కిరణ్ పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యులు సరిత భూపాల్‌రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్దలతో రుద్రాభిషేకం పూజలు

**న్యాల్‌కల్, నవంబరు 3, ప్రభాతవార్త:** మండలంలోని హద్నూర్ గ్రామంలో కార్తీక మాసాన్ని పురస్కరించుకుని రుద్రాభిషేకం పూజా కార్యక్రమాలు భక్తి శ్రద్దలతో కొనసాగుతున్నాయి. కార్తీక మాసాన్ని పురస్కరించుకుని 9వ రోజైన గురువారం గ్రామానికి చెందిన మాతం శెట్టి గణపతి దంపతులు ఆలయ అర్చకులు శివమూర్తి స్వామి, సిద్దయ్య స్వాములు మంత్రాలు వల్లిస్తుండగా పూజా కార్యక్ర మాలు నిర్వహించారు. ఆలయంలో కొలువున్న ఆంజనేయస్వామి, శివలింగాలకు పూల దండలతో అలంకరించి రుద్రాభిషేకం పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమాల్లో భక్తులకు అర్చకులు శివమూర్తిస్వామి తీర్థ ప్రసాదాలు అందించి ఆశీర్వచనాలు చేశారు.



భారత్ జోడో యాత్రకు తరలుతున్న కాంగ్రెస్ నాయకుల దృశ్యం

## భారత్ జోడోయాత్రకు తరలిన కాంగ్రెస్ శ్రేణులు

**జహీరాబాద్, నవంబరు 3, ప్రభాతవార్త:** రాహుల్ గాంధీ నిర్వహిస్తున్న భారత్ జోడో యాత్ర సంగారెడ్డి జిల్లాకు చేరుకోవడంతో గురువారం యాత్రలో పాల్గొనేందుకు జహీరాబాద్ నియోజకవర్గం నుంచి పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో తరలివెళ్లారు. నియోజకవర్గంలోని జహీరాబాద్, న్యాల్‌కల్, ఝరాసంగం, కోహీర్, మొగుడంపల్లి మండలాల్లోని ఆయా గ్రామాల నుంచి పార్టీ శ్రేణులు ప్రత్యేక వాహనాల్లో పార్టీకి, రాహుల్ గాంధీకి అనుకూలంగా నినాదాలు చేస్తూ తరలివెళ్లారు. టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి డాక్టర్ జెట్టి గీతారెడ్డి ఆధ్వర్యంలో ఆయా మండలాలకు చెందిన పార్టీ శ్రేణులు తరలివెళ్లారు. కార్యక్రమంలో జహీరాబాద్ ఎంపిపి అధ్యక్షులు గిరధర్‌రెడ్డి, ఆయ మండలాల పార్టీ అధ్యక్షులు నరసింహారెడ్డి, రామలింగారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, మక్సూద్,హనుమంత్‌రావు పాటిల్, కండెం నర్సింలు తదితరులు ఉన్నారు.

### న్యాల్‌కల్ నుంచి..



భారత్ జోడో యాత్రకు తరలుతున్న కాంగ్రెస్ నాయకుల దృశ్యం

**న్యాల్‌కల్, నవంబరు 3, ప్రభాతవార్త:** రాహుల్ గాంధీ నిర్వహిస్తున్న భారత్ జోడో యాత్రలో పాల్గొనేందుకు మండలంలోని ఆయా గ్రామాల నుంచి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో తరలివెళ్లారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బిరేదార్ శ్రీనివాస్‌రెడ్డి, డిసిసి ఉపాధ్యక్షులు కొత్తపల్లి భాస్కర్‌రెడ్డి, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గుండంగారి తిరుపతిరెడ్డిల ఆధ్వర్యంలో ఆయా గ్రామాల నుంచి పార్టీ నాయకులు, కార్యకర్తలు పార్టీకి అనుకూలంగా నినాదాలు చేస్తూ తరలివెళ్లారు. కార్యక్రమానికి తరలివెళ్లిన వారిలో న్యాల్‌కల్, హద్నూర్ సొసైటీ చైర్మన్లు సిద్దలింగయ్యస్వామి, ఎక్కెల్లి జగన్నాథ్‌రెడ్డి, నాయకులు మైబు పటేల్, ముంగి శ్రీనివాస్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

### ఝరాసంగం నుంచి..



భారత్ జోడో యాత్రకు తరలుతున్న కాంగ్రెస్ శ్రేణుల దృశ్యం

**ఝరాసంగం, నవంబరు 3, ప్రభాతవార్త:** రాహుల్ గాంధీ నిర్వహిస్తున్న భారత్ జోడో యాత్ర సంగారెడ్డి జిల్లాకు చేరుకోవడంతో గురువారం మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివెళ్లారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆధ్వర్యంలో ఆయా గ్రామాలకు చెందిన పార్టీ శ్రేణులు ప్రత్యేక వాహనాల్లో రాహుల్ గాంధీకి, కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా నినాదాలు చేస్తూ తరలివెళ్లారు.

## మల్గిలో సప్తహా భజన కార్యక్రమాలు

**న్యాల్‌కల్, నవంబరు 3, ప్రభాతవార్త:** మండలంలోని మల్గి గ్రామ శివారులోని కొండగట్టుపై కొలువున్న శ్రీశ్రీశ్రీ నవనాథ్ సిద్దలింగేశ్వర దేవాలయంలో ఈనెల 21వ తారీఖు నుంచి వారం రోజుల పాటు సప్తహా భజన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు మహాయోగిని జగదీశ్వరి మాత, ఆలయ కమిటి బాధ్యులు పేర్కొన్నారు. సప్తహా భజన కార్యక్రమాలను పురస్కరించుకుని ఆలయంలో ఆహ్వాన పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటి బాధ్యులు మాట్లాడుతూ సప్తహా భజన కార్యక్రమాలకు సంగారెడ్డి జిల్లాతో పాటు కర్ణాటక రాష్ట్రం నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చే అవకాశాలు ఉన్నాయన్నారు. నవంబరు 27వ తేదీ వరకు ఆలయంలో నిర్వహించే భజన, కీర్తనలు జరుగుతాయన్నారు. ఉత్స వాలకు శ్రీశ్రీశ్రీ మల్లినాథ్ మహారాజ్‌మల్లయ్య ముత్య నీర్గుడి హాజరవుతున్నట్లు పేర్కొన్నారు. భజన కార్యక్రమం విజయవంతంగా ముగసేలా తగు ఏర్పాట్లు చేసినట్లు వివరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కొత్తపల్లి భాస్కర్‌రెడ్డి, న్యాల్‌కల్ సొసైటీ చైర్మన్ సిద్దలింగయ్యస్వామి, సిద్దారెడ్డి, పుండ్లిక్‌రావు పాటిల్, కిషోర్, ఎన్కతల నర్సింహారెడ్డి, గ్రామ సర్పంచ్ మారుతి తదితరులు పాల్గొన్నారు.

## మేదపల్లిలో ఉపాధి పనులపై సమీక్ష

**ఝరాసంగం, నవంబరు 3, ప్రభాతవార్త:** మండలంలోని మేదపల్లి గ్రామంలో ఉపాధి హామి పథకంలో చేపట్టే పనులపై గురువారం గ్రామ సభ నిర్వహించారు. గ్రామ సర్పంచ్ పరమేశ్వర్ పాటిల్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమీక్షలో గ్రామంలో ఉపాధి పనులను చేసుకునే తీరుపై ఉపాధి ఏపిఓ రాజ్‌కుమార్ గ్రామస్థులకు అవగాహన కల్పించారు. రైతులు తమ వ్యవసాయ భూముల వద్దకు వెళ్లేందుకు దారులు, చేరువుల్లో పూడిక తీత పనులు, భూముల వద్ద కాల్వలను నిర్మించుకోవడం లాంటి పనులు చేసుకునే అవకాశాలు ఉంటాయన్నారు. పండ్ల తోటలు పెంచుకోవాలనే రైతులు ధరఖాస్తు చేసుకోవాలని, పండ్ల తోటలను పెంచుకునేందుకు ప్రభుత్వం రాయితీలను అందచేస్తుందన్నారు.



మేదపల్లిలో గ్రామ సభ నిర్వహిస్తున్న దృశ్యం

## రోడ్డు డివైడర్‌కు ఢీకొని వ్యక్తి మృతి

**జోగిపేట, నవంబర్ 03,ప్రభాతవార్త:** జోగిపేటలో రోడ్డు డివైడర్‌కు ఢీకొని ఓ వ్యక్తి మృతిచెందిన సంఘటన జోగిపేటలో గురువారం నాడు మధ్యాహ్నం జరిగింది. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. పుల్కల్ మండలం ఇసోజిపేటకు చెందిన చాకలి మల్లేశం 45 గురువారంనాడు మధ్యాహ్నం ఏడుపాయలకు వెళ్తున్న సందర్భంలో జోగిపేటలో డివైడర్‌ను ఢీ కొట్టి తీవ్ర గాయాలపాలయ్యాడు. వెంటనే అతనిని జోగిపేట ప్రభుత్వాసుపత్రికి తరలించగా అక్కడ ఆయన మృతి చెందాడు. ఈ మేరకు పోలీసులకు కుటుంబసభ్యులు ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నారు.

## పాఠశాలను పరిశీలించిన ఎంపిడిఓ



పాఠశాలను తనిఖీ చేస్తున్న ఎంపిడిఓ

**నాగల్‌గిద్ద, నవంబరు 3, ప్రభాతవార్త:** మండలంలోని ముక్తాపూర్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలను మండల అభివృద్ధి అధికారి షజీలుద్దీన్ గురువారం పరిశీలించారు. పాఠశాలలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను ఎంపిడిఓ పరిశీలించారు. కొనసాగుతున్న అభివృద్ధి పనులు నాణ్యతతో చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జగదీష్, ప్రధానోపాధ్యాయులు రాజశ్రీ, ఉపాధ్యాయులు ఉన్నారు.

## మూసేసిన డిస్ట్రిబ్యూషన్ ఛానళ్లు తెరిపించేలా చర్యలు

### ఇరిగేషన్ డిప్యూటి ఇఇ రమాదేవి

**జోగిపేట, నవంబర్ 03,ప్రభాతవార్త:** అందోలు చెరువు ఆయకట్టు కింద వెంచర్లు ఏర్పాటవుతున్న సందర్భంలో ఇప్పటికే చెరువుకు సంబంధించిన డిస్ట్రిబ్యూషన్ ఛానళ్లు మూసివేస్తుండటం, మరి కొన్ని మూసివేసే ప్రయత్నాలు జరుగుతన్న విషయంలో అన్ని డిస్ట్రిబ్యూషన్ ఛానళ్లను తిగిరి తీయించేందుకు తగిన చర్యలు తీసుకుంటామని అందోలు డివిజన్ ఇరిగేషన్ డిప్యూటి ఇఇ రమాదేవి తెలిపారు. గురువారంనాడు ఆమె ప్రభాతవార్తతో మాట్లాడుతూ అందోలు చెరువుకింద ఆయకట్టు భూముల్లో ఏర్పాటవుతున్న వెంచర్లకు తమ శాఖ నుంచి ఎలాంటి ఎన్‌వోసిలు ఇవ్వలేదని, మూసివేసిన డిస్ట్రిబ్యూషన్ ఛానళ్లు తెరవాలని మూడు వెంచర్లకు ఇప్పటికే నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు. అయితే ఈ విషయా న్ని ఇరిగేషన్ ఇఇ దృష్టికి తీసుకువెళ్లి అవసరమైన చర్యలను చేపడతామని, ఇరిగేషన్ ఛానళ్లు ఎవరు మూసివేసినా చర్యలు తప్పవని ఆమె హెచ్చరించారు.

## పిహెచ్‌సిని తనిఖీ చేసిన డిఎంహెచ్ఓ



పిహెచ్‌సిని పరిశీలిస్తున్న డిఎంఅండ్‌హెచ్ఓ

**నాగల్‌గిద్ద, నవంబరు 3, ప్రభాతవార్త:** మండలంలోని కరస్‌గుత్తి గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని గురువారం డిఎంహెచ్ఓ తనిఖీ చేసినట్లు ఆస్పత్రి వైద్యురాలు ఉషారాణి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆస్పత్రిలో చికిత్స అందుకుంటున్న రోగులకు పండ్లు పంపిణి చేశారన్నారు. రోగులకు అందుతున్న వైద్య సేవలపై రోగులతో ఆరా తీశారన్నారు. కరస్‌గుత్తి పిహెచ్‌సిని 30 పడకల ఆస్పత్రికి అప్‌గ్రేడ్ చేయనున్నట్లు ప్రకటించారన్నారు. కార్యక్రమంలో ఆస్పత్రి వైద్య సిబ్బంది అనురాధ, గిరికుమార్, గురుస్వామి తదితరులు ఉన్నారు.

## రాజ్‌గోపాల్‌రెడ్డి గెలవాలని సిద్దివినాయకుడికి బిజెపి నాయకుల పూజలు

**న్యాల్‌కల్, నవంబరు 3, ప్రభాతవార్త:** నల్గొండ జిల్లా మునుగోడు శాసన సభ ఉప ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అభ్యర్థి కోమటిరెడ్డి రాజ్‌గోపాల్‌రెడ్డి శాసన సభ్యులుగా విజయ దుందుబి మోగించేలా ఆశీర్వచనాలు అందించాలంటూ భారతీ జనతా పార్టీ నాయకులు గురువారం మండలంలోని రేజింతల్ గ్రామ శివారులో స్వయంభూవుగా కొలువురీని నిత్య పూజలందుకుంటున్న శ్రీ సిద్దివినాయక ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ అర్చకులు మోహన్‌రావు జ్యోషి మునుగోడులో బిజెపి అభ్యర్థి విజయం సాధించేలా దీవించాలని వేద మంత్రాలు వల్లిస్తూ సిద్దివినాయకుడికి హారతి అందచేశారు. కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు ఏక్‌నాథ్ పాటిల్, ప్రధాన కార్యదర్శి మల్లేశం, ఓబిసి మోర్చా నాయకులు సుధీర్ బండారి, మండల నాయకులు ప్రభు చారి, బిజెవైఎం నాయకులు నర్సింలు, వాసు తదితరులు పాల్గొన్నారు.



ఆలయంలో పూజలు చేస్తున్న నాయకులు